# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -66 మంగళవారం 26 -12-2023 పేజీలు -4. వెల రూ.2/-





సలార్ మేకింగ్ వీడియో విడుదల

## నేడు ఢిల్లీకి సిఎం రేవంత్

ప్రధాని మోడీతో సమావేశం అయ్యే ఛాన్స్

రేంవత్‌ను కలిసిన మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్,డిసెంబర్25 జనవాహిని

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మంగళవారం ఢిల్లీకి వెళ్లను న్నారు. ఈ మేరకు బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అదేరోజు సాయంత్రం 4 గంటలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ భేటీ అనంతరం ఏఐసీసీ అగ్రనేతలతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం అయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో టీపీసీసీ చర్చలు, పార్లమెంట్ ఎన్నికలపై చర్చించనున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెట్టి సోమవారం సిఎం రేవంత్‌ను ఆయన నివాసంలో కలిశారు. ఆయన వెంట ఎన్నారైలు కూడా ఉన్నారు. మర్యాదపూర్వక భేటీ అని తెలుస్తోంది.

## లోక్‌సభ ఎన్నికలపై బిఆర్ఎస్ దృష్టి

- నియోజకవర్గాల వారీగా కెటిఆర్ సమీక్ష
- చేవెళ్ల నేతలతో తెలంగాణభవన్‌లో భేటీ
- అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కార్యచరణకు సిద్ధం
- విస్తృతంగా పర్యటిస్తూ ముందుకు సాగాలన్న కెటిఆర్

హైదరాబాద్,డిసెంబర్25 జనవాహిని

లోక్‌సభ ఎన్నికలకు సమా యత్తం కావాలని, అసెంబ్లీల వారీగా భేటీలు ఏర్పాటు చేసుకోవాలని పార్టీ నేతలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశించారు. చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గ నేతలతో సోమవారం కేటీఆర్ సమావేశమ య్యారు. జనవరి 26వ తేదీలోగా సమావేశాలు పూర్తి చేసుకోవాలని కేటీఆర్ సూచిం చారు. అసెంబ్లీ ఎన్నికల ఓటమితో కుంగిపోవద్ద ని, పరాజయం చెందిన బీఆర్ఎస్ అభ్యర్థులే నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లని, వారు ఆయా నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించాలని కేటీఆర్ స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో దెబ్బతిన్న బీఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలని ప్రయత్నిస్తోంది. స్వేదపత్రం విడుదలతో పాటు



ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, కవిత, హరీష్ రావులు అప్పుడే కాంగ్రెస్ వాగ్దానాలపై నిలదీస్తున్నారు. ఇదే అస్త్రంగా రేపటి ఎన్నికల్లో నిలదీయాలని చూస్తున్నారు.

## శంషాబాద్‌లో దట్టమైనపొగమంచు

- విజిబిలిటీ లేకపోవడంతో విమానాల మళ్లింపు
- విజయవాడ, బెంగూళూరులకు పలు విమానాలు





వివరాలు 2లో


## సింగరేణి ఉద్యోగులకు న్యాయం చేస్తాం

ఇంటి సమస్యలు తక్షణం తీరుస్తాం

ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీధర్ బాబు హామీ




వివరాలు 2లో


## యేసుక్రీస్తు మార్గం మానవాళికి ముక్తిమార్గం

ఎమ్మెల్యే తలసాని




వివరాలు 2లో


## చాపకిందనీరులా కరోనా వ్యాప్తి

### కొత్తగా 628 కరోనా కేసులు నమోదు

### ఆదివారం కరోనాతో ఒకరు మృతి

### కేరళలో పెరుగుతున్న కేసుల సంఖ్య

న్యూఢిల్లీ,డిసెంబర్25 జనవాహిని

:దేశంలో కరోనా చాప కింద నీరులా విస్తరిస్తోంది. దేశవ్యాప్తంగా కరోనా యాక్టివ్ కేసులు 4 వేల మార్కును దాటాయి. గడిచిన 24 గంటల్లో కొత్తగా 628 కరోనా కేసులు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. కేంద్ర వైద్య, ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల మేరకు, ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సోమవారం ఉదయం 8 గంటల వరకూ 312 యాక్టివ్ కేసులు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 3,742 నుంచి 4,054కు పెరిగింది. తాజా కేసుల్లో ఒక్క కేరళలోనే 128 కేసులు వెలుగుచూశాయి. ఆదివారం కరోనాతో ఒకరు మృతి చెందారు. దీంతో కొవిడ్ తో మృతి చెందిన వారి సంఖ్య 5,33,334కు చేరింది.

దీంతో మొత్తం కేసుల సంఖ్య 3,128కు చేరినట్లు అధికారులు తెలిపారు. అటు కర్ణాటకలో 73, మహారాష్ట్రలో 50, రాజస్థాన్ లో 11, తమిళనాడులో 9, తెలంగాణలో 8 కేసులు నమోదైనట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. గత 24 గంటల్లో కరోనా నుంచి 315 మంది కోలుకున్నారు. దీంతో ఇప్పటివరకు కోలుకున్న వారి సంఖ్య 4,44,71,860 చేరుకుంది. దేశంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 0.01 శాతం మాత్రమేనని కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. జాతీయ రికవరీ రేటు 98.81 శాతంగా ఉండగా.. మరణాల రేటు 1.18 శాతంగా ఉందని తెలిపింది. ఇప్పటివరకూ 220.67 కోట్ల కరోనా వ్యాక్సిన డోసులు పంపిణీ చేసినట్లు వెల్లడించింది. మరోవైపు, థానేలో తాజాగా 5 కరోనా కొత్త వేరియంట్ జేఎన్ 1 కేసులు నమోదయ్యాయి. నవంబర్ 30 నుంచి 20 నమూనాలు



పరీక్షించగా 5 జేఎన్ 1 కేసులు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం థానేలో యాక్టివ్ కేసుల సంఖ్య 28కి పెరిగింది. వారిలో ఇద్దరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతుండగా మిగిలిన వారు ఇళ్లల్లో కోలుకుంటున్నట్లు అధికారులు తెలిపారు..ఈ పండుగ సీజన్ అందరికీ ఆనందం, శాంతి, సౌభాగ్యాల ను అందించాలని కోరుకుంటున్నాను. క్రిస్మస్‌కు ప్రతీకలైన సామరస్యం, కరుణ స్ఫూర్తిని వేడుకగా సెలబ్రేట్ చేసుకుందాం. ప్రతి ఒక్కరూ ఆనందం, ఆరోగ్యాలతో నివసించే ప్రపంచం కోసం అందరం కృషి చేద్దాం. జీసస్ క్రీస్తు బోధనలు గుర్తుచేసుకుందాం అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాగా ఢిల్లీలోని ప్రఖ్యాత 'సాక్రెడ్ హార్ట్ కేథడ్రల్ చర్చ్'లో ఆదివారం రాత్రి ప్రార్థనలు జరిగాయి. బెంగళూరులోని సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ కేథడ్రల్‌లో కూడా ఘనంగా ప్రార్థనలు జరిగాయి. క్రిస్‌మస్ పర్వదినాన్ని పురస్కరిం ుకొని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము దేశ పౌరులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ట్వీట్ చేశారు. భారతదేశం, విదేశాలలో ఉన్న పౌరులకు, ముఖ్యంగా క్రైస్తవ సోదరులు, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు. ఈ సంతోషకరమైన సందర్భంగా న్యాయం, స్వేచ్ఛ విలువలపై ఆధారపడిన సమాజాన్ని నిర్మించాలని సంకల్పిద్దాం. యేసుక్రీస్తు బోధలను మన జీవితంలో అనుసరిద్దాం అంటూ ట్వీట్ చేశారు.

## దేశవ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు

చర్చిల్లో అర్థరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు

శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని, రాష్ట్రపతి



న్యూఢిల్లీ,డిసెంబర్25జనవాహిని

దేశ వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటాయి. చర్చిలన్నీ పండగ కళను సంతరించుకు న్నాయి. భక్తులంతా అర్థరాత్రి నుంచే వేడుకల్లో పాల్గొన్నారు. ఢిల్లీతో సమా కేరళలో పండగను ఘనంగా జరుపుకున్నారు. అర్థరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కర్ణాటకలోని బెంగళూరులో అన్ని చర్చిల్లో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. పుదుచ్చేరిలో పెద్ద ఎత్తున భక్తులు చర్చిలకు తరలివచ్చారు. హిమాచల్ ప్రదేశ్ ధర్మశాలలో వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానికులతో పాటు.. విదేశీయులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలసి ఉండేలా ఏసు ప్రభువు దీవించాలని అన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రపంచ శాంతి కోసం ఏసు జన్మించాడని, అదే విశ్వాసంతో క్రైస్తవ సోదరులు వేడుకలు జరుపుకుంటున్నారని అన్నారు. ప్రముఖ చర్చిల్లో అర్థరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు

దేశవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం అర్థరాత్రి నుంచి చర్చిల్లో ప్రార్థనలు కొనసాగుతున్నాయి. విద్యుత్ దీప కాంతులతో వెలిగిపోతున్నాయి. ఇక ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిఒక్కరూ శాంతి, సౌభాగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. జీసస్ క్రీస్తు బోధనలను గుర్తుచేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఆయన స్పందించారు

## పిచ్చికుక్కల దాడిలో మహిళకు గాయాలు ఆస్పత్రి తరలింపు



బెజ్జూర్,: పత్తి ఏరేందుకు చేసుకు వెళ్తున్న మహిళపై పిచ్చికుక్క దాడి చేసి తీవ్రంగాగాయపరిచింది. బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంలోని కుకుడ గ్రామానికి చెందిన సడమేక సుక్రుబాయి సోమవారం కోర్తేగూడ గ్రామ సమీపంలోని పత్తి చేనులో పత్తి ఏరడానికి వెళుతుండగా, ఒక్కసారిగా పిచ్చికుక్క దాడి చేసింది. చేతులపై కరవడంతో తీవ్ర గాయాలయ్యాయి. అటువైపు వెళుతున్న కొంతమంది కూలీలు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వైద్యం కోసం బెజ్జూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం కాగజ్నగర్ పట్టణానికి తరలించారు.

## హైదరాబాదులో ఘోరం కుక్కల దాడిలో ఐదు నెలల చిన్నారి మృతి



హైదరాబాద్ షేక్పేట్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కుక్కల దాడిలో ఐదు నెలల పసికందు మృతిచెందింది. 17 రోజుల క్రితం బాలుడి(శరత్)ని గుడిసెలో పడుకోబెట్టి తల్లిదండ్రులు పనికి వెళ్లారు.

తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి తీవ్ర గాయాలతో పడి ఉన్నాడు. దీంతో హుటాహుటిన హైదరాబాద్లోని నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. 17 రోజులుగా ఐసీయూలో మృత్యువుతో పోరాడిన చిన్నారి పరిస్థితి విషమించి ఇవాళ తుదిశ్వాస విడిచారు. షేక్పేట్లోని వినోభానగర్ లో ఈ ఘటన చోటుచేసుకుంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాలు పరిశీలించగా.. వీధికుక్కలు దాడి చేసినట్లు గుర్తించారు.

## పాము కాటుకు.. పసి పాప బలి

కర్నూలు(క్రిష్ణగిరి),: క్రిష్ణగిరి మండలం పెద్దొడ్డి గ్రామంలో బోయ రవి కూతురు చిన్నారి ఇంటిముందు ఆడుకుంటుండగా నాగుపాము కాటువేసింది. పాప అరుపులు విని అక్కడికి వెళ్లి రాయి తొలగించి చూడగా.. రెండు నాగు పాములు ఉన్నట్లు గుర్తించి.. వాటిని బంధువులు హతమార్చారు .చంపిన రెండు పాముల్లో ఒకటి నల్ల నాగుపాము. మరొకటి తెల్ల నాగుపాము. పాపని అంబులెన్స్ లో హాస్పిటల్ కి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మరణించడం జరిగిందని సమాచారం. పాము కాటుతో పసిపాప మృతిచెందడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## వైద్యశాఖలో ముగిసిన విచారణ?...

**- అప్పట్లో పనిచేసిన ఉద్యోగులు,**
**-కొలువులు పొందిన వారిలో ఆందోళన**




ఒంగోలు, వైద్యారోగ్యశాఖలో ఉద్యోగ నియామకాల విషయంలో చోటుచేసు కున్న అవినీతి, అక్రమాలపై చేపట్టిన విచారణ ముగిసింది. నేడోరేపో కలెక్టర్కు నివేదిక అందనుంది. దీంతో అప్పట్లో పనిచేసిన ఉద్యోగులతోపాటు అక్రమ పద్ధతిలో కొలువులు పొందిన వారు ఆందోళన చెందుతున్నారు. వైద్యారోగ్యశాఖలో 2020లో స్టాఫ్నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఇతర పోస్టులను భర్తీ చేశారు. అందుకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ నుంచి నియామ కాల వరకూ అనేక అక్రమాలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై కలెక్టర్ దినేషకుమార్ సమగ్ర విచారణకు ఆదేశించారు. జడ్పీ సీఈవో జాలిరెడ్డి నేతృత్వంలో మరో ముగ్గురు అధికారులతో కమిటీని నియమించారు. వీరి పర్యవేక్షణలో జడ్పీ, విద్యాశాఖ కార్యాలయాల్లో పనిచేస్తున్న సుమారు ఎనిమిది మంది 40 రోజులపాటు విచారించారు. ఉద్యోగాల కోసం అభ్యర్థులు చేసుకున్న దరఖాస్తు లతోపాటు మెరిట్ జాబితాలు, అర్హత సర్టిఫికెట్లను పరిశీలించారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా పలు పోస్టులను భర్తీ చేసినట్లు వారు ప్రాథమికంగా గుర్తించారు. అందుకు సంబంధించి ఉద్యోగాలు పొందిన వారిని కూడా విచారించారు. ధ్రువీకరణపత్రాలు పరిశీలించి అనుమానం వచ్చిన వాటిని ఆయా కళాశాలలకు పంపించి అవి నిజమైనవా, నకిలీవా అని నిర్ధారించుకున్నారు. సర్టిఫికెట్ల పరిశీలన సమయంలోనే సుమారు పది మంది అభ్యర్థులు ఉద్యోగాలు పొందిన సమయంలో సమర్పించిన సర్టిఫికెట్లకు, ఒరిజనల్స్కు తేడా ఉన్నట్లు గుర్తించారు. కొన్ని సర్టిఫికెట్లు కలర్ జెరాక్స్లు పెట్టి అక్రమంగా ఉద్యోగాలు పొందినట్లు గుర్తించినట్లు సమాచారం. ఇలా పలు విభాగాలకు చెందిన ఉద్యోగ నియామకాల్లో అక్రమాలు జరిగాయని నిర్ధారణ అయినట్లు తెలిసింది. వీటన్నింటిపై విచారణాధికారి జాలిరెడ్డికి సమగ్ర నివేదిక సమర్పించినట్లు సమాచారం. దాన్ని ఆయన త్వరలోనే కలెక్టర్ దినేషకుమార్కు అందజేయనున్నట్లు తెలిసింది. దీంతో అప్పట్లో పనిచేసిన ఉద్యోగులతోపాటు అక్రమంగా కొలువులు పొందిన వారిలో టెన్షన్ మొదలైంది. విచారణాదికారి నివేదిక ఇస్తే ఎవరిపై వేటు పడుతుందోనని వైద్యశాఖ ఉద్యోగులు కలవరపడుతున్నారు. ఉద్యోగాలు పొందిన వారు మాత్రం ఎటువంటి పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు.


## ఆమె చనిపోతూ ఐదుగురికి పునర్జన్మ

విశాఖపట్నం, పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులు చూపిన ఔదార్యం ఆరుగురికి పునర్జన్మనిచ్చింది. బ్రెయిన్ డెడ్ అయిన మహిళ అవయవాలను దానం చేసి ఆదర్శంగా నిలిచారు ఆ కుటుంబ సభ్యులు. జీవన్రాన్ రాష్ట్ర కోఆర్డినేటర్, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం.. అనకాపల్లి జిల్లా గవరపాలెం గ్రామానికి చెందిన వెలము పూర్ణకుమారి(53) తన కుమారుడుతో ద్విచక్రవాహనంపై ఈనెల 21న విశాఖ వస్తున్నారు.విశాఖ పోర్టు ఫ్లై ఓవర్ పై వారి ద్విచక్రవాహనం ప్రమాదానికి గురైంది. ఈ సంఘటనలో కిందపడిన పూర్ణకుమారి తలకు తీవ్రగాయమై అధిక రక్తస్రావం జరిగింది. దీంతో ఆమెను రామ్నగర్లో కేర్ ఆస్పత్రిలో చేర్పించారు. విషయం తెలుసుకున్న మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని కేర్ ఆస్పత్రి వైద్యులను ఆదేశించారు. వైద్యులు ప్రత్యేక శ్రద్ధ వహించి తలకు శస్త్రచికిత్స చేశారు. అయినప్పటికీ ఈనెల 23 రాత్రి బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు ప్రకటించారు.మంత్రి అమర్నాథ్ ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడి అవయదానం కోసం ప్రోత్సహించగా అంగీకరించారు

జీవన్దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ రాంబాబుతో మాట్లాడి అవయదాన ప్రక్రియ ప్రారంభించాలని మంత్రి సూచించారు. ఆమె గుండె, రెండు కిడ్నీలు, రెండు కార్నియాలు, లివర్ తొలగించి అవసరమైన వారి కోసం తరలించినట్లు డాక్టర్ రాంబాబు తెలిపారు. అవయదానం చేయడానికి ముందుకు వచ్చిన పూర్ణకుమారి కుటుంబ సభ్యులను డాక్టర్ రాంబాబు అభినందించారు. పూర్ణకుమారికి భర్త జగదీశ్వరరావు, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

## 52 శాతం పెరిగిన కోవిడ్ కొత్త కేసులు

### డబ్ల్యుహెచ్ఓ వెల్లడి



న్యూఢిల్లీ, గత నెల రోజులుగా ప్రపంచవ్యాప్తంగా కొత్త కోవిడ్ కేసుల సంఖ్య 52 శాతం పెరిగిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) వెల్లడించింది. 8,50,000కు పైగా కొత్త కేసులు నమోదయ్యాయని తెలిపింది. అయితే, గత 28 రోజుల కాలంతో పోలిస్తే, కొత్త మరణాల సంఖ్య 8శాతం తగ్గింది. 3వేల మంది ఈ కాలంలో మరణించారని డబ్ల్యుహెచ్ఓ తన తాజా ప్రకటనలో తెలిపింది. కోవిడ్ మొదటిసారి తలెత్తినప్పటి నుండి తాజాగా డిసెంబరు 17 వరకు 77.2 కోట్ల మందికి కోవిడ్ వచ్చింది. దాదాపు 7 కోట్ల మరణాలు సంభవించాయి. 118000 మంది ఆస్పత్రి పాలయ్యారని, 1600కి పైగా ఐసియులు ఏర్పాటు చేశారని డబ్ల్యుహెచ్ఓ పేర్కొంది. అంటే ప్రపంచవ్యాప్తంగా వరుసగా 23, 51 శాతం కేసులు పెరిగాయని తెలిపింది. అయితే ప్రస్తుతం వేస్తున్న వ్యాక్సిన్లు అన్ని రకాల తీవ్ర వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తున్నాయని ఆ ప్రకటన తెలిపింది.

కోవిడ్ వల్ల శ్వాసకోశ సంబంధిత వ్యాధులు మాత్రమే కాకుండా ఫ్లూ, ఆర్ఎస్వి, పిల్లల్లో చిన్నతనంలో వచ్చే న్యుమోనియా వంటి వ్యాధులు బాగా పెరుగుతున్నాయని తెలిపింది. ప్రస్తుతం అందుబాటులో వున్న సాధనాలను ఉపయోగించి ఇన్ఫెక్షన్లు, తీవ్ర వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని డబ్ల్యుహెచ్ఓ ఆదేశించింది.

## గుండె పోటుతో విద్యార్థి మృతి




జైపూర్, జైపూర్లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో విషాదం చోటుచేసుకుంది. 9వ తరగతి చదువుతున్న 14 ఏళ్ల విద్యార్థి గుండె పోటుతో చనిపోయాడు. ఈ ఘటన ఖర్ధానిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో జరిగింది. చనిపోయిన విద్యార్థిని యోగేష్ సింగ్గా గుర్తించారు. డిసెంబర్ 19న ఉదయం 8:30 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. రోజువారి మాదిరిగానే పాఠశాలకు వచ్చిన విద్యార్థి క్లాస్ రూంలోకి అడుగుపెట్టే సమయంలో తమ టీచర్పై కుప్పకూలి పడిపోయాడు. దీంతో చికిత్స నిమిత్తం వెంటనే ఆసుపత్రికి తరలించారు. కానీ ఫలితం లేకపోయింది. కర్ధాని పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మనోజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రోజువారి మాదిరిగానే విద్యార్థి అన్నయ్య అతిడిని పాఠశాలలో దించాడు.అతను తన తరగతి గదికి వెళ్తున్నాడు. అప్పటికే సగం మంది విద్యార్థులు వచ్చారు. మిగతా విద్యార్థులు వస్తున్నారు. తరగతి గది ముందు టీచర్ నిలబడి ఉన్నాడు. క్లాస్ రూం వద్దకు చేరుకున్న విద్యార్థి ఉపాధ్యాయుడి మీద పడిపోయాడు. దీంతో అతడిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. విద్యార్థిని రక్షించడానికి వైద్యులు ఎంత ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. విద్యార్థి మరణానికి గుండె పోటు కారణంగా వైద్యులు తేల్చారు. విషయం గురించి తెలియడంతో వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ మృతిపై కుటుంబసభ్యులు ఇప్పటివరకు ఎటువంటి అనుమానం వ్యక్తం చేయలేదు. పోస్ట్మార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

## తలసేమియా బాధితులకు హెచ్ఎల్ఏ పరీక్ష




నెల్లూరు,: రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన తలసేమియా బాధిత చిన్నారులకు నెల్లూరు రెడ్క్రాస్లో శనివారం హెచ్ఎల్ఏ పరీక్ష నిర్వహిం చారు. వైద్యులు, పారామెడికల్ సిబ్బంది వారికి ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. ఎమెల్సీ, రెడ్క్రాస్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్రెడ్డి వైద్య పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన 300 మంది చిన్నారులకు రెడ్క్రాస్లో హెచ్ఎల్ఏ టైపింగ్ పరీక్ష చేస్తున్నామన్నారు. ఈ పరీక్షలో ఎంపికయిన చిన్నారులకు అన్ని విధాలా వైద్య చికిత్సలు అందిస్తామని చెప్పారు. అర్హులయిన తలసేమియా చిన్నారులకు బోన్మ్యారో మార్పిడి శస్త్రచికిత్స చేయిస్తామ న్నారు. ఈ శస్త్రచికిత్సకు రూ. 35 లక్షలు ఖర్చు అవుతుందని, దాతల సహకారంతో చేస్తామన్నారు. ఇప్పటికే ఆరుగురికి ఈ శస్త్రచికిత్స అందించామని తెలిపారు. తలసీమియా విభాగం కన్వీనర్ డాక్టర్ సీత మాట్లాడుతూ రూ. 10వేలు ఖర్చయ్యే హెచ్ఎల్ఏ పరీక్షను బెంగళూరు సంకల్ప ఫౌండేషన్ సహకారంతో చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్క్రాస్ కమిటీ సభ్యులు డాకారపు రవిప్రకాష్,
దాసరి రాజేంద్రప్రసాద్, ప్రసాద్రెడ్డి, జనార్దన్ రాజు, శ్రీహరిరెడ్డి, ప్రసన్నా జనేయులు, డాక్టర్ హరిత, భాస్కర్రెడ్డి, లోకేష్, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో మరో 656 కరోనా కేసులు




న్యూఢిల్లీ, కొత్త వేరియంట్ జేఎన్.1పై భయాలు నెలకొన్న వేళ దేశంలో కరోనా కేసులు పెరుగుతున్నాయి. ఒక్కరోజులో 656 కేసులు నమోదయ్యాయి. కేరళలో కరోనాతో ఒకరు మరణించారు. దేశంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 3,742కు పెరిగిందని కేంద్ర ఆరోగ్య శాఖ ఆదివారం తెలిపింది. ఇందులో దాదాపు 3 వేల కేసులు కేరళలోనే ఉన్నాయి. కాగా, జేఎన్.1 వేరియంట్ వేగంగా వ్యాప్తి చెందుతున్నప్పటికీ దాని వల్ల తీవ్రమైన ఇన్ఫెక్షన్ల ముప్పు కానీ ఆస్పత్రుల్లో చేరాల్సిన అవసరం కానీ లేదని డేటాను బట్టి తెలుస్తోందని ఎయిమ్స్ మాజీ డైరెక్టర్, సీనియర్ పల్మనాలజిస్ట్ డాక్టర్ రణదీప్ గులేరియా పేర్కొన్నారు. జేఎన్.1 కోసం అదనపు డోస్ వ్యాక్సిన్ అవసరం లేదని సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్షియం చీఫ్ డాక్టర్ ఎన్కే అరోరా తెలిపారు. ముఖ్యంగా 60 ఏళ్లు ఆపై వయసు వారితో పాటు క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స తీసుకుంటున్నవారు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

# నంద్యాల పట్టణంలో ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు..

- క్రీస్తు జననం సర్వమానవాళికి శుభదినం... రెవరెండ్ కొత్తమాసి జోసఫ్.

- క్రైస్తవ ఆలయాను దర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో... ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి.

-క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు.. ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి.




నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 25. జనవాహిణి న్యూస్. క్రీస్తు జననం సర్వమానవాళికి శుభదినం,ఇదే ప్రజలందరికి కలుగబోవు మహాసంతోషకరమైన సువర్తమానం అని నంద్యాల హెూలీ క్రాస్ కెథడ్రల్ డీనరీ చైర్మన్ రెవరెండ్ కొత్తమాసి జోసఫ్ సందేశం అందించారు. స్థానిక సీఎస్ఐ హెూలీ క్రాస్ కేథడ్రల్,తెలుగు బాప్టిస్ట్ రక్షణాలయ ,యేసుకృప మినిస్ట్రీస్ చర్చి,ఎల్వాయ్ చర్చి,హెూసన్నా మందిర్ పలు ఆలయాల్లో అర్ధరాత్రి దాటిన తరువాత సోమవారం జరిగిన క్రిస్మస్ ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి పట్టణంలోని క్రైస్తవ ఆలయాల్లో క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలోని హెూలీ క్రాస్ కెథడ్రల్ (పెద్దచర్చి), తెలుగు బాప్టిస్ట్ రక్షణాలయం,యేసుకృపమినిస్ట్రీస్ చర్చిలలో చర్చి ఫాదర్లు ఎమ్మెల్యేకు ప్రార్థనలు చేసి క్రిస్మస్ దీవెనలు,ఆశీర్వచనాలు అందజేశారు. చర్చి పాస్టర్లు సందేశం అందిస్తూ సృష్టికర్త అయిన దేవాది దేవుడు(క్రీస్తు) మానవరూపంలో కన్య మరియమ్మ గర్భాన పశువుల పాకలో బాలయేసుగా ఓ పవిత్ర హృదయం జన్మనిచ్చిన శుభదినమే క్రిస్మస్అని అన్నారు. చీకటి నిండిన ఈలోకంలో నింగినుండి తార భువికి దిగినవేళ,క్రీస్తులోకానికి వస్తూ ప్రేమ సందేశం,శాంతి సందేశం తీసుకొచ్చాడని తెలిపారు. క్రీస్తు అందరిలో మానవత్వాన్ని,ప్రేమ తత్వాన్ని తట్టిలేపి,మేల్కొల్పి కరుణామృతం నింపాడన్నారు.

క్షమాగుణమనే ఆయుధంతో శాంతి దీపాన్ని వెలిగించి ప్రతి ఒక్కరి హృదయాలలో క్రిస్మస్ వెలుగులు నింపాడన్నారు. పాపాన్ని తొలగించడానికి అందరికి రక్షణను ఇవ్వడానికి లోకరక్షకుడైన యేసు క్రీస్తు జన్మించాడని చెప్పారు. సర్వమానవాళికి ప్రేమసందేశం అందించిన సంతోషకరమైన శుభదినమే క్రిస్మస్ అని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవుని క్రీస్తుని చల్లని దీవెనలతో అందరం సంతోషంగా ఆరోగ్యవంతంగా ఉన్నామని,గత కరోనా కష్టకాలంలో దేవుడు అందరిపై తన ఆశీర్వాదాలు కురిపించారన్నారు. అలాగే శిల్పాకుటుంబంపై అందరి చల్లని దీవెనలు,ఉండాలని మీరందరి ఆశీర్వాదాల వల్లనే నేడు మీమందు ఎమ్మెల్యేగా సేవలను అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్మోహన్రెడ్డి కొరకు,తన కొరకు ప్రత్యేకంగా ప్రార్ధనలు చేయాలని దేవుని దీవెనలు,మీ అందరి ఆశీర్వాదాలు ఎల్లప్పుడు తనపై,రాష్ట్ర ముఖ్యమంత్రిపై ఉండాలని కోరారు.

వేలాదిమంది క్రైస్తవులు భక్తితో క్రిస్మస్ ప్రత్యేక పార్థనలకొరకు భక్తులు బారులుతీరారు. పలు ఆలయంలో ఏర్పాటు చేసిన క్రీస్తు పుట్టుక పశువుల పాక, శాంతాక్లాజ్ ప్రత్యేక ఆకర్షణ గానిలిచాయి. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యదర్శి కారురవికుమార్,మాజీ కౌన్సిలర్ అమృతరాజ్,చర్చిలకు కార్యవర్గసభ్యులు,క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

# లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు నంద్యాలకే గర్వకారణం.... ఎమ్మెల్యే శిల్ప.




నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 25. జనవాహిణి న్యూస్.గత నెల 11వ తేదీన మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టినరోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో మన నంద్యాల వాసులకు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు మరియు బెస్ట్ టీచర్ అవార్డు రావడం ఎంతో గర్వకారణం అని అన్నారు. రియాసతి ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ నంద్యాల జిల్లా వారి ఆధ్వర్యంలో మన నంద్యాలకు చెందిన షేక్ ఆఫీసర్ రెహమాన్ నియాజి గారికి ఉర్దూ కవిత్వంలో మరియు ఎం.విజమాన్ గారికి ఉర్దూ భాష అభివృద్ధి కార్యక్రమాలలో లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు మరియు ఉర్దూ బెస్ట్ టీచర్ అవార్డు వచ్చిన సందర్భాన ముసాయిరా మరియు అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంలో మన ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఉర్దూ భాష ఎంతో మధురమైనది అని ఈ భాషకు చెందినవారు ఎక్కువమంది ఉన్నారని మరియు మన ప్రభుత్వము కూడా ఉర్దూ భాష మరియు ముస్లిం మైనారిటీల అభివున్నతి కోసం ఎంతో అభివృద్ధి చేస్తుందని అదే కాకుండా ఉర్దూ జూనియర్ కాలేజ్ కు కావలసిన ఆర్థిక సహాయాన్ని కూడా మన శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గారు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇషాక్ భాషా గారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో ఉర్దూ భాషకు రెండవ అధికార భాషగా ప్రకటించడం అదేవిధంగా నంద్యాల కు ఉర్దూ భాష మరియు విద్యార్థుల కోసం ఆరు బిల్డింగులు శాంక్షన్ కావడం దానికి కావలసిన నిధులు కూడా రావడం ఎంతో హర్షనీయమని అన్నారు.చైర్ పర్సన్ బాగుంది సార్ గారు మాట్లాడుతూ మనం మన మాతృభాషను ఎన్నడూ మర్చిపోకూడదని మాతృభాష అభివృద్ధి కోసం ఉర్దూ భాష అభివృద్ధి కోసం నంద్యాలలో మన ఎమ్మెల్యే గారు మరియు మన ముఖ్యమంత్రి గారు ఎన్నో కార్యక్రమాలు జరుపుతున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉర్దూ కవి సమ్మేళనం కూడా నిర్వహించడం జరిగింది.

ఇందులో కడప రాయచోటి విజయవాడ కర్నూలు మరియు తదిత ప్రాంతాల నుంచి ఉర్దూ భాష కవులు మరియు 10 నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ సలాముల కో ఆప్షన్ నెంబర్, ప్రముఖ న్యాయవాది బదని కౌన్సిలర్లు ఉర్దూ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమలవుతేనే సమానత్వం

(జనవాహిని హుస్నాబాద్ టౌన్ రిపోర్టర్ తిప్పారపురా జేందర్)బిన్న సంస్కృతి సంప్రదాయాలు కలిగిన భారతదేశంలో కుల వివక్షకు, సామాజిక అసమానతలకు మనుధర్మ శాస్త్రమె మూల కారణమని దళిత సంఘాల నాయకులు మండిపడ్డారు.భారతదేశ వెనుకబాటు తనానికి మనుస్మృతియే ప్రధాన కారణమని డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతిఘటించి డిసెంబర్ 25న మనుస్మృతిని దహనం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో దళిత, బహుజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం మనుస్మృతి దహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ మనువు చెప్పిన సూత్రాలన్నీ పేద ప్రజలను, మహిళలను తీవ్రంగా అవమానించే లాగా ఉన్నాయని అన్నారు.

అందుకే ప్రజలందరూ మనుధర్మాన్ని వీడి, ప్రజాస్వామిక ఆలోచన విధానంతో ముందుకు సాగాలని అన్నారు. సర్వ సమానత్వం సాధించాలంటే భారత రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమలు కావాలని అదొక్కటే మనందరికీ శరణ్యమని అన్నారు. అనంతరం మనుస్మృతిని దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేడం లింగమూర్తి, ముక్కెర సంపత్ కుమార్, బంక చందు, వెన్న రాజు, ఎనగందుల శంకర్, గొర్ల ఐలేష్ యాదవ్, భూక్య సరోజన, పోతుగంటి బాలయ్య, గుగులోతు రాజు నాయక్, పొన్నాల వినోద్ కుమార్,

బోయిని కమల, జేరుపోతుల సంజీవ్, బోయిని రాజ మల్లయ్య, లావుడ్యా బిక్య నాయక్, బెజ్జంకి బాబు, తుమ్మ రాజారాం, రుద్రారపు శరత్ బాబు,

బోయిని కొమురయ్య, బత్తుల రవి, రామగిరి కుమారస్వామి, బండారి అజిత్, సావుల మధు, బదనపురం నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## టెక్కే భారతమాత గుడిలో నిర్మించనున్న విశ్వహిందూ పరిషత్ నూతన భవన నిర్మాణ కార్యాలయానికి భూమా కిషోర్ రెడ్డి రు.50 వేలు విరాళం..!



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 25. జనవాహిణి న్యూస్.స్థానిక నంద్యాల పట్టణంలోని టెక్కే భారతమాత గుడిలో త్వరలో నిర్మించనున్న విశ్వహిందూ పరిషత్ నూతన భవన నిర్మాణ కార్యాలయానికి భూమా కిషోర్ రెడ్డి రు.50 వేల రూపాయలను విరాళంగా ఇచ్చారు. అనంతరం భారతమాత గుడిలో బిజెపి నేతలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు బిజెపి ఆళ్లగడ్డ ఇంచార్జి భూమా కిషోర్ రెడ్డి, నంద్యాల ఇంచార్జి అభిరుచి మధును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నేతలు వైఎన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బెస్త (గంగపుత్రల) సంఘం వారి అన్నదాన సత్రం నకు భూమి పూజ కార్యక్రమం..!



ఆళ్లగడ్డ. డిసెంబర్. జనవాహిణి న్యూస్.నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం శ్రీ అహెూబిల మఠం పరంపరాధీన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం దిగువ అహెూబిలం లో 46వ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి వారి దివ్య ఆశీస్సులతో నూతనంగా బెస్త (గంగపుత్రల) సంఘం వారి అన్నదాన సత్రం నకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించినట్లు నంద్యాల మార్కెట్ కమిటీ మెంబర్ యల్.ప్రసాద్ తెలిపారు. తదుపరి కుల బాంధవులచే 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల బెస్త కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జీవన్గి మెథడిస్ట్ చర్చ్ లో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి డిసెంబర్:25బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో సోమవారం నాడు మేథడిస్ట్ చర్చ్ లో యేసు క్రీస్తు జన్మదినాన్ని ప్రజలు సంతోషంగా జరుపుకోవడం జరిగింది. యేసు క్రీస్తు సమాజానికి సేవ, మానవాళి పై కరుణ అనేవి క్రీస్తు సందేశం అని అన్నారు. ఈ పండగను శాంతితో, ఆనందంతో జరుపుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మెథడిస్ట్ చర్చ్ సంఘ సభ్యులు పాల్గొని ఒకరితో ఒకరు "హ్యాపీ మేరీ క్రిస్టమస్ మేరీ మేరీ క్రిస్టమస్" అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మెథడిస్ట్ చర్చ్ స్థానిక సంఘ కాపరి విజయ్ కుమార్, మరియు రిటైర్డ్ పాస్టర్ %=వజ.ూ%.ఆనందం పాస్టర్,మరియు పాస్టర్ %జు%.మోసెస్,మరియు సంఘ సభ్యులు ఇ.దేవప్ప, ఇ.రాజు. ఇ. ఎలిషం, ఇ . బెనోహర్,కే.నర్సింలు,వై.రాధాకృష్ణ, ఇ.లక్ష్మణ్,ఇ. ఆనంద్ కుమార్, బాలు, బసంతి, బెనోహర్, పి. బన్నీ,ఎం.ప్రకాశం, వై.బాలకృష్ణ,ఆర్.రవి కుమార్, ఇ. ప్రసాద్, ఇ.విజయ్, ఎస్.సురేష్, వై. సాంబ ఇ. మహదేవప్ప, ఇ, పవన్, శివాజీ,ఆర్. రాజు, కే. అశోక్, మహేష్,శ్రీను, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# అమ్మ.. నాన్న స్పీకర్ అయ్యాడు...!!

చూడ్డానికి నువ్వు లేవు

ఆత్మీయులతో నీ జ్ఞాపకాలను పంచుకుంటున్నాం...





వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25( జన వాహిని న్యూస్): అమ్మ .. నాన్న స్పీకర్ అయ్యాడు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర శాసనసభ పతి ఎన్నికయ్యారు. శాసనసభపతిగా అధికార ఎమ్మెల్యేలతో పాటు అఖిలపక్ష ఎమ్మెల్యేలంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ అందరి వాడని ఆదరించారు. అందరూ కలిసి శాసనసభలో అలింగణం చేసుకొని నాన్నతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ శాసనసభలో ప్రసంగించారు అసెంబ్లీ ఎన్నికల్లో నాన్న గెలుపొందడానికి రాత్రింబవళ్లు కష్టపడి తమ్ముడు నేను ఎన్నికల ప్రచారం చేసాం.. గత ఎన్నికల్లో నువ్వు ఉండి నాన్నతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి నీవు లేని లోటు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది అయినా పాత జ్ఞాపకాలను దిగమైంది అన్ని కనపరాచారం చేసాము... ప్రజలు నాన్నను ఆశీర్వదించారు అధిక మెజారిటీతో గెలుపొందాడు. అప్పుడు మంత్రి అయితే ఇప్పుడు స్పీకర్ అయ్యాడు. మళ్లీ పూర్వ వైభవం వచ్చింది. గతం కంటే ఇంకా ఎక్కువ గౌరవం పెరిగింది. స్పీకర్ గా ఎమ్మెల్యేలు మంత్రులు ఎమ్మెల్సీలు ముఖ్యమంత్రి ఆదరించడమే కాకుండా జన ఆదరణ అధికంగా ఉంది డిసెంబర్ 25న క్రిస్టమస్ పండగ సందర్భంగా ప్రజలు ఆదరించి ఆహ్వానించారు ఈ ఆనందాన్ని పంచుకోవడానికి నువ్వు లేవు. కరోనా రాకసి నిన్ను మింగేసింది. మమ్మల్ని ఒంటరి చేసింది . నీ చేదు జ్ఞాపకాలను మిగిల్చింది. నీ తృతీయ వర్ధంతి సందర్భంగా నాయకుల కార్యకర్తల ప్రజల అభిమానం ఆదరణ మధ్య వర్ధంతి రోజున నీ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటున్నాం రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ప్రతిపక్ష నాయకులు సభ వేదిక కింద కూర్చున్నారు. తెలంగాణ రాష్ట్ర సభ నిర్వహణ వాడి వేడిగా సాగుతుంది అధికార ప్రతిపక్షాల మధ్య ప్రజా సమస్యలపై గత ప్రభుత్వ వైఫల్యాలపై చర్చ జరుగుతుంది రాష్ట్ర శాసనసభపతిగా నాన్న విధులు నిర్వహిస్తున్నారు. ప్రజా ప్రతినిధుల మధ్య వాదోపవాదాలు జరుగుతుంటే నాన్న స్పీకర్ గా గురుతర బాధ్యత నిర్వహిస్తున్నారు శాసనసభ నిర్వహణపై ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజల మన్ననలు పొందుతున్నారు కానీ చూడ్డానికి నీవు లేవమ్మా.. నీవు ఏ లోకంలో ఉన్న నాన్నను మమ్మల్ని చూస్తున్నావని దీవిస్తున్నావని విశ్వాసంగా నమ్ముతున్నాము అమ్మ .. నీ చేదు జ్ఞాపకాలను జీర్ణించుకోలేకపోయినా పుట్టెడు దుఃఖంతో దిగమింగుకొని ప్రజలే బంధువులుగా భావించి వారి మధ్య నీ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ బతుకు సాగదీస్తున్నాము. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి ఎన్నికయ్యారు స్పీకర్ గా నాన్న ఉన్నారు ఇద్దరు వికారాబాద్ జిల్లాకు చెందిన ముఖ్య నాయకులే.. ప్రజలు వారిపై ఎంతో విశ్వాసము ఉంచారు జిల్లా అభివృద్ధి చేస్తారని ఆకాంక్షిస్తున్నారు. సదా జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ నీ కూతురు అనన్య..

# ప్రజా పాలన కోసం కౌంటర్లు ఏర్పాటు చేయాలి

- ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు దరఖాస్తుల స్వీకరణ

-గ్రామపంచాయతీలో సభలు ఏర్పాటు

-వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25 (జనవాహిని న్యూస్):ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు అధికారులు రెండు రోజులలో ఏర్పాట్లు పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారురాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన, ఆరు గ్యారంటీల అమలు కోసం ఈనెల 28వ తేదీ నుండి జనవరి 6 వరకు అర్హుల నుండి దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టిందని అందుకోసం జిల్లా వ్యాప్తంగా అధికారులు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.సోమవారం గూగుల్ మీట్ ద్వారా జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసీల్దారులు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించడానికి అధికారులు అందరూ సిద్ధంగా ఉండాలని నియోజకవర్గం, మండల, మున్సిపల్, గ్రామస్థాయిలలో ప్రత్యేక అధికారుల బృందాలను ఏర్పాటు చేసుకొని ఉదయం 8 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుండి 6 గంటల వరకు రోజు రెండు ధాపాలుగా దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ప్రజలకు చేరువగా పాలన అందించడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని, జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు దశలవారీగా సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీలు అందించడం కోసం ఈ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. దరఖాస్తుదారుల సౌకర్యార్థం మహిళలకు రెండు కౌంటర్లు, పురుషులకు ఒక కౌంటర్ చొప్పున వేరువేరుగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి వారికి కావలసిన కుర్చీలు, టెంట్లు, త్రాగునీరు లాంటి సదుపాయాలు సమకూర్చాలన్నారు.

ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు ఒక రోజు ముందు ప్రతి గ్రామాలలో, వార్డుల్లో దండోరా (టామ్ టామ్) వేయించి, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. అన్ని గ్రామస్థాయిలలో పట్టణ స్థాయిలో అన్ని వార్డులలో సభలు నిర్వహించాలన్నారు. కార్యక్రమాలు నిర్వహించబోయే తేదీలు సమయాలను ముందస్తుగా ప్రజలకు తెలియజేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ సభకు వచ్చే ప్రజలు తమ దరఖాస్తులను పూర్తి చేసుకుని వచ్చేటట్లు చూడాలన్నారు. అన్ని పథకాలకు ఒకటే దరఖాస్తు ద్వారా స్వీకరించాలని తెలిపారు. ప్రతి టీంలో రెవెన్యూ, గ్రామపంచాయతీ అగ్రికల్చర్, పౌర సరఫరాలు, హెడ్మాస్టర్లు, ఎంఈవోలు, విద్యుత్, వైద్య శాఖల అధికారులు ఉండాలన్నారు. ఎనిమిది రోజులు పని దినాలలో ప్రతిరోజు రెండు గ్రామాల చొప్పున కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రామ సభలు నిర్వహించి అవసరం మేరకు కౌంటర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామ సభలలో అన్ని శాఖల అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలన్నాఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, డీఎస్పీలు, జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



పెద్దపల్లిబీరామగిరి,(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)

సింగరేణి యూనియన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆర్జి -3 డివిజన్ లోని ఎ ఎల్ పి ,ఓ సి పి 2, ఓ సి పి1, గనులపై ప్రచారంలోమంత్రి శ్రీధర్ బాబు పాల్గొని పాల్గొని సింగరేణి కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్మికుల సంక్షేమ%శీ%కోసం కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ తరఫునమంథని నుండి పోటీ చేసిన నాకు ఓటు వేసి గెలిపించినందుకు మంత్రి శ్రీధర్ బాబు సింగరేణి కార్మికులందరికీ కృతజ్ఞతలు తెలియజేశాడు మరియు సింగరేణిలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూనియన్ ఐఎన్టీయూసీ నీ గెలిపించాలని కోరుతూ మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు సొంత ఇంటి కాల నిజం చేస్తామని, నూతన అండర్ గ్రౌండ్ బొగ్గు గనులను ఏర్పాటు చేస్తామని, కొత్తగా ఉద్యోగ%శీ% లో చేరిన కార్మికులకు ఒక సంవత్సరం కాలంలోఇంటర్నల్ ఉద్యోగాల నోటిఫికేషన్ వేస్తామని, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇన్కంటాక్స్ రద్దు చేస్తామని, డిపెండెంట్ మహిళ ఉద్యోగులకు చదువు తగ్గ విధంగా ఉద్యోగ%శీ% ఇస్తామని, కార్మికుల కుటుంబాలకు కార్పొరేట్ వైద్యం అందిస్తామని, డిపెండెంట్ కార్మికులు డబ్బులు ఖర్చు లేకుండా ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తామని, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై హైపవర్ కమిటీ ఏర్పాటు చేస్తామని , కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణికార్మికులకు అండగా ఉంటుందని మీ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని మంత్రి శ్రీధర్ బాబు సింగరేణి కార్మికులకు హామీ ఇచ్చారు , సింగరేణి ఎన్నికలలో ఐ ఎన్ టి యు సి, గెలిపించాలని ఈనెల27 తేదీన గడియారం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో ఐఎన్టీయూసీ గెలిపించాలని కోరారు.. ఈ ప్రచారంలో భాగంగా ఐఎన్టిసి అధ్యక్షుడు జనక్ ప్రసాద్, ఆర్జీ -3 ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపత యాదవ్, ఐఎన్టీయూసీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు ఈ ప్రచరంలో పాల్గొన్నారు.

# అటల్ బిహారీ వాజ్ పేయి చిత్ర పటానికి ఘన నివాళులు



కామారెడ్డి డిసెంబర్ 25 జనవాహిణి

బీజేపీ జిల్లా కార్యాలయంలో భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల భరత్ మాట్లాడుతూ అధికారం వస్తుంది పోతుంది పార్టీలు వస్తాయి, పోతాయి కానీ ఈ దేశం ఎప్పటికీ నిలిచే ఉంటుంది మేము అధికారాన్ని మాత్రమే వదిలేస్తున్నాము అంతేకానీ ఈ దేశం పట్ల మాకున్న బాధ్యతని కాదు అని ప్రధానిగా అవిశ్వాసం సందర్భంగా అటల్ జి పార్లమెంటులో ప్రసంగించారు అని, మేము ఎన్నికల్లో ఓడిపోయినా మా జీవితం ఈ దేశ సేవకే అంకితమని హితోపదేశం చేసిన నేటి ప్రతి బీజేపీ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. నాడు ఇలాంటి మహినీయుల ఎనలేని కృషి వల్లే నేడు భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించి నేడు భారత దేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మోడి జీ నాయకత్వంలో ముందుకు సాగుతుందనీ, ఈ ప్రపంచానికి దిశా నిర్దేశం చేస్తూ విశ్వ విజేతగా ఒడిఒడిగా అడుగులు ముందుకు వేస్తుందనీ అన్నారు.

# నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి విరాళం..



నందవరం.డిసెంబర్ 25. జనవాహిణి న్యూస్. బనగానపల్లె మండలం నంద వరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారికి బెంగళూరు వాస్తవ్యులు బొమ్మిశెట్టి చిన్న చౌడయ్య, లక్ష్మీదేవి గార్లు ఆలయానికి 6 అడుగులు సేఫ్టీ లాకర్ ను బహుకరించారు. లాకర్ విలువ 1,30,000/- (లక్ష ముప్పాయి వేలు) రూపాయలు ఆలయ కార్య నిర్వహణ అధికారి వి.ఎల్.యన్.రామానుజన్ గారికి అందించారు.

# జగన్‌ను గెలిపించి తప్పు చేశాం

## ఇక జన్మలో జగన్ సిఎం కాలేడు - ఎమ్మెల్యే మేకపాటి ఆగ్రహం

కడప,డిసెంబర్25 జగన్‌ను గెలిపించి మనం తప్పు చేశామని ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు . కడపలో నిర్వహించిన మాజీ మంత్రి వీరారెడ్డి వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి, ఇతర టీడీపీ నేతలు కూడా ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. అయితే మేకపాటి మాత్రం సీఎం జగన్ పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాత్రం జగన్ విషయంలో బాగా హర్ట్ అయ్యారు. టికెట్ ఇవ్వలేమని తనకు ముందే చెప్పేయడంతో ఆయన వైసీపీకి గుడ్ బై చెప్పి టీడీపీలో చేరారు. ఇప్పుడు సీఎం జగన్ పై ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. ఎమ్మెల్యేగా నాలుగు సార్లు గెలిచినా, తన గ్రాఫ్ బాగా లేదంటూ సీఎం జగన్ కించపరిచారని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి గుర్తు చేశారు. ఉదయగిరిలో తాను డబ్బులు వసూలు చేశానని జగన్ చెప్పారని, అసలు ఉదయగిరిలో ఏముందని సంపాదించడానికి? అని ప్రశ్నించారు. పార్టీ బలోపేతం కోసం ఎంతో శ్రమించానని, లేనిపోని అనుమానాలతో తనకు టికెట్ లేదని చెప్పారని, ఇప్పుడా టికెట్ ని అమ్మకానికి పెట్టారని ఆరోపించారు. అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని జగన్ సర్వనాశనం చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఎటుచూసినా అభివృద్ధి అనేదే లేదని, జగన్ చుట్టూ ఉండేవారు, సలహాదారులు ఎవరికివారు దోచుకునేవాళ్లేనని మండిపడ్డారు. బటన్లు నొక్కడమే పనిగా పెట్టుకొని రాష్ట్రాన్ని జగన్ నాశనం చేశారని విమర్శించారు. సీఎం జగన్ కి ధనదాహం తీవ్రమైందని విమర్శించారు ఎమ్మెల్యే మేకపాటి. రుషికొండలో భవనాలను సరదాగా కట్టుకున్నట్టుగా ఉందన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఉన్న గుణగణాలేవీ జగన్ కు రాలేదని విమర్శించారు. ఏపీలో అక్రమ కేసులు, అన్యాయాలను ఇక భరించలేమన్నారు. జగన్ ఇక జన్మలో ముఖ్యమంత్రి కాలేరని తేల్చి చెప్పారాయన.

జగన్ లాంటి వారు రాష్ట్రాన్ని పాలిస్తే ప్రజలు బాగుపడరని, మరింత అప్పుల్లో కూరుకుపోతారని చెప్పారు. ఏపీలో ఈసారి టీడీపీ ప్రభుత్వం రాకపోతే ప్రజలంతా గుండు కొట్టించుకోవాల్సిందేనన్నారు.

ఏపీలో వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యేల సీట్ల వ్యవహారం ఇప్పుడు హైలైట్ అవుతుంది కానీ.. ఆయన సీటివ్వలేను అని చాన్నాళ్ల క్రితమే ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డికి తేల్చి చెప్పారు. ఆ తర్వాత ఎమ్మెల్సీ ఎన్నికల్లో మేకపాటి విప్ ధిక్కరించి వ్యతిరేక ఓటు వేసి జగన్ ఆగ్రహానికి గురయ్యారు. పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. అప్పటినుంచి ఆయన టీడీపీతో



కలసి నడుస్తున్నారు. ఇటీవల అధికారికంగా టీడీపీ కండువా కప్పుకున్నారు. అప్పటినుంచి సీఎం జగన్ పై విమర్శల డోసు మరింతగా పెంచారు. సీఎం జగన్ జీవితంలో ముఖ్యమంత్రి కాలేరంటూ శాపనార్థాలు పెడుతున్నారు. వైసీపీ బహిష్కృత ఎమ్మెల్యేలలో సీఎం జగన్ ని ఘాటుగా తిడుతున్న నేత ఈయనే కావడం విశేషం.

# ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు అధికారులు రెండు రోజులలో ఏర్పాట్లు పూర్తి చేయాలి...

– జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా స్టాపర్ డిసెంబర్ 25

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన, ఆరు గ్యారంటీల అమలు కోసం ఈనెల 28వ తేదీ నుండి జనవరి 6 వరకు అర్హుల నుండి దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టిందని అందుకోసం జిల్లా వ్యాప్తంగా అధికారులు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.

సోమవారం గూగుల్ మీట్ ద్వారా జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసీల్దారులు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించడానికి అధికారులు అందరూ సిద్ధంగా ఉండాలని నియోజకవర్గం, మండల, మున్సిపల్, గ్రామస్థాయిలలో ప్రత్యేక అధికారుల బృందాలను ఏర్పాటు చేసుకొని ఉదయం 8 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుండి 6 గంటల వరకు రోజు రెండు ధాపాలుగా దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ప్రజలకు చేరువగా పాలన అందించడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని, జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు దశలవారీగా సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీలు అందించడం కోసం ఈ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. దరఖాస్తుదారుల సౌకర్యార్థం మహిళలకు రెండు కౌంటర్లు, పురుషులకు ఒక కౌంటర్ చొప్పున వేరువేరుగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి వారికి కావలసిన కుర్చీలు, టెంట్లు, త్రాగునీరు లాంటి సదుపాయాలు సమకూర్చాలన్నారు.ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు ఒక రోజు ముందు ప్రతి గ్రామాలలో, వార్డుల్లో దండోరా (టామ్ టామ్) వేయించి, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. అన్ని గ్రామస్థాయిలలో పట్టణ స్థాయిలో అన్ని వార్డులలో సభలు నిర్వహించాలన్నారు. కార్యక్రమాలు నిర్వహించబోయే తేదీలు సమయాలను ముందస్తుగా ప్రజలకు తెలియజేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ సభకు వచ్చే ప్రజలు తమ దరఖాస్తులను పూర్తి చేసుకుని వచ్చేటట్లు చూడాలన్నారు. అన్ని పథకాలకు ఒకటే దరఖాస్తు ద్వారా స్వీకరించాలని తెలిపారు. ప్రతి టీంలో రెవెన్యూ, గ్రామపంచాయతీ అగ్రికల్చర్, పౌర సరఫరాలు, హెడ్మాస్టర్లు, ఎంఈవోలు, విద్యుత్, వైద్య శాఖల అధికారులు ఉండాలన్నారు. ఎనిమిది రోజులు పని దినాలలో ప్రతిరోజు రెండు గ్రామాల చొప్పున కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రామ సభలు నిర్వహించి అవసరం మేరకు కౌంటర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామ సభలలో అన్ని శాఖల అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, డీఎస్పీలు, జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతా...

**నియోజకవర్గం బెల్టు షాపుల మూసివేత పై కార్యాచరణ ప్రకటించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.**



నాంపల్లి/డిసెంబర్ 25

మునుగోడు నియోజకవర్గం ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు ప్రతి గ్రామానికి గ్రామ అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేసుకొని అభివృద్ధి చేసుకోవాలని నియోజకవర్గ ప్రజలకు దిశా నిర్దేశం గ్రామ అభివృద్ధి కమిటీల పనితీరును పరిశీలించ డానికి త్వరలోనే నియోజకవర్గ గ్రామస్తులతో కలిసి 10 బస్సుల్లో ఆర్మూర్ నియోజకవర్గంలో స్టడీ టూర్ కు ప్లాన్ మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో మునుగోడు మండలంలోని 26 గ్రామాల ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు మునుగోడు ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు ఈ సమావేశంలో ముఖ్యంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బెల్ట్ షాపులను మూసివేయాలని ప్రజలకు సూచించారు ప్రచారం చేస్తున్న సందర్భంలో ఎంతో మంది మహిళలు గ్రామాలలో విచ్చలవిడిగా ఉన్న బెల్టు షాపులో వల్ల సంసారాలు ఆగమవుతున్నాయని తమ దృష్టికి తీసుకొచ్చారని ఎన్నికల ప్రచారంలో బెల్ట్ షాపులు మూసేస్తానని హామీ ఇచ్చిన దానికి అనుగుణంగా బెల్ట్ షాప్ ల మూసివేతకు కార్యచరణ ప్రకటించారు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి బెల్ట్ షాప్ ల విషయంలో చాలా సీరియస్ గా ఉంటానని తాగుడు వల్ల ఎన్నో కుటుంబాలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు మద్యపానానికి వ్యతిరేకం కాదని కానీ బెల్ట్ షాపులు ఎక్కడపడితే అక్కడ దొరకడం వల్ల యువత చెడిపోతుందన్నారు చట్ట ప్రకారం బెల్ట్ షాపులు అమ్మడానికి వీలులేదని గ్రామాలలో నాయకులు అందరూ ఏకమై బెల్టు షాపులు లేకుండా చేయాలని పిలుపునిచ్చారు బెల్ట్ షాపుల్ని బంద్ చేయించాల్సిన బాధ్యత మీ అందరి పైన ఉందని ఈ అంశం రాజకీయంతో సంబంధం లేదన్నారు

నా పదవి పోయినా పర్లేదు బెల్ట్ షాపులు మాత్రం మూసివేయాల్సిందే అని ఈ విషయంలో రాజు పడేది లేదని మరోసారి స్పష్టం చేశారు రాబోయే తరాలకు ఈ విచ్చల విది తాగుడు వాళ్ల మనం ఏ సందేశం ఇస్తున్నాము ప్రశ్నించారు బెల్ట్ షాపులు మోసేయడం అనేది గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క సామాజిక బాధ్యతని గుర్తు చేశారు బెల్ట్ షాప్ లో మూసివేసే ప్రయత్నంలో నాతోపాటు నడిచిన వాళ్లకే ప్రాముఖ్యత ఇస్తానని నేను తీసుకున్న ఈ నిర్ణయం నాకోసం కాదు సమాజం కోసం ప్రజల కోసం అన్నారు 2014 ముందు గ్రామాలలో బెల్ట్ షాపులు లేవని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బెల్ట్ షాపులు లేవని టిఆర్ఎస్ ప్రభుత్వంలో బెల్ట్ షాపులు వచ్చి ఎంతోమంది యువకులు చనిపోయారని వీటిని కంట్రోల్ చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మనందరి మీద ఉందని గుర్తు చేశారు ఈ విషయాన్ని ప్రతీ కార్యకర్త ఆషామాషగా తీసుకోవద్దు బెల్ట్ షాపు ఉద్యమం మునుగోడు నుండే మొదలవ్వాలని పిలుపునిచ్చారు ఒక ఉద్యమం లాగా ఇది రావాలి బెల్ట్ షాపుల మూసివేయాలని ప్రతి గ్రామంలో దండోరా వేయించండి అని కార్యకర్తలకు సూచించారు ప్రతి గ్రామంలో పదిమందితో ఒక కమిటీ వేయాలని ఈ పదిమందిలో నలుగురు మహిళలు ఉండేలా చూసుకోవాలని ఊరి పొలిమేర లోపల గంజాయి గాని తాగుడు గాని లేకుండా చేయడం ఈ కమిటీ యొక్క విధి అని సూచించారు

ప్రతి గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసుకోవాలి

గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ప్రతి గ్రామంలో ఒక విలేజ్ డెవలప్మెంట్ కంపెనీ ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు సూచించారు అభివృద్ధి కమిటీ ద్వారానే గ్రామంలో ఎటువంటి అభివృద్ధి చేయాలనే దానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవాలని దానికి సంబంధించిన నిధుల సమకూర్చడం విషయాలు కూడా చర్చించాలని పేర్కొన్నారు విలేజ్ డెవలప్మెంట్ కమిటీల పనితీరును పరిశీలించడానికి ఆర్మూర్ నియోజకవర్గం 10 బస్సులలో వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులతో పాటు నేను కూడా వచ్చి పరిశీలిద్దామని నియోజకవర్గ ప్రజలకు తెలిపారు

# రైతులపై కర్ణాటక మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు



బెంగళూరు: రైతులపై కర్ణాటక మంత్రి శివానంద పాటిల్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రుణమాఫీ కోసం రైతులు ప్రతి ఏడాది కరువు రావాలని కోరుకుంటున్నారని అన్నారు.బెళగావీలో జరిగిన ఓ కార్యక్రమంలో రుణ మాఫీల గురించి మాట్లాడారు. దీనిపై బీజేపీ మండిపడింది."వ్యవసాయానికి కరెంట్, నీరు ఉచితంగా లభిస్తున్నాయి. ప్రభుత్వాలు వ్యవసా యాన్ని ప్రోత్సహించడానికి ప్రయత్నా లు చేస్తున్నాయి. అయినప్పటికీ రుణ మాఫీ రద్దు కోసం రైతులు కరువు రావాలని కోరుకుంటున్నారు. ఇలా కోరుకోవడం ఏ మాత్రం సరికాదు." అని మంత్రి శివానంద పాటిల్ అన్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

శివానంద పాటిల్ వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అవమానించిందని దుయ్యబట్టింది. పాటిల్‌ను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేసింది. సీఎం సిద్ధరామయ్య మంత్రి వర్గం తెలివిలేని వాళ్లతో నిండి పోయుందని విమర్శించింది.

# విప్లవ కార్మిక సంఘం జి.ఎల్.బి.కేస్ ను గెలిపించాలి




.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం బాబు క్యాంప్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో ఏ.ఐ.ఎఫ్. టు.యు , ఐఎఫ్టియు నాయకులు మాట్లాడారు. ఈనెల 27వ తారీఖున జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో ఏ.ఐ.ఎఫ్.టీ.యు, ఐ.ఎఫ్.టి.యు బలపరుస్తున్న విప్లవ సంఘమైన జిఎల్బీజీకేఎస్ ను గెలిపించాలని కార్మికులను కోరారు. 2017లో జరిగిన ఎన్నికలలో గుర్తింపు సంఘముగా ఎన్నికైన టీబీజీకేఎస్ ఇచ్చిన హామీలనుమరిచిం దన్నారు.ప్రాతినిధ్యం వహించిన ఐ.ఎన్.టి యు.సి కార్మికుల సమస్యల,సంక్షేమం పట్ల ఆలోచించిన పాపాన పోలేదని తెలిపారువిప్లవ సంఘమైన జి.ఎల్.జి.బి.కే.ఎస్ ని గెలిపిస్తే కార్మికులకున్నా సమస్యలను పరిష్కరిస్తూ, వారి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ముఖ్యంగా సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల బూర్జువా పార్టీలకు కొమ్ముకాస్తున్న సంఘాలను తరిమికొట్టాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ఐ ఎఫ్ టి యు జాతీయ కార్యదర్శి టి శ్రీనివాస్, జి ఎల్ బి కే ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె విశ్వనాథ్ ఎస్ జి ఎల్ బి కే ఎస్ రాష్ట్ర నాయకులు ఏం పోషకాలు జి యల్ బి కే ఎస్ ఉపాధ్యక్షులు రామన్న డీజిల్ బి కే ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి చాంద్ పాషా, నాయకులు ఎండి జాఫర్ టి శ్రీనివాస్ రెడ్డి చరణ్ రత్నం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అటల్ బిహారీ ఆశయాలను సాధించండి

ఘనంగా వాజ్ పేయి జయంతి



ం..భారతరత్న, మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి అందరికీ ఆదర్శం అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు.వాజ్ పేయి 99 వ జయంతి వేడుకలను స్థానిక రాంజీ గోండు ఆవాసంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్ పేయి నైతిక విలువలు కలిగిన రాజకీయం చేశారని అన్నారు. ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, సీనియర్ నాయకులు దూది ప్రకాష్, స్వామి,మోహన్, ఆకుల శంకర్, శ్రావణ్ కుమార్, నర్సింగ్, మహిళా మోర్చ నాయకురాలు కమల, కళ్యాణి, రాంజీ గోండు ఆవాసం నిర్వహకులు లక్ష్మి నారాయణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్ టీయూసీని భారీ మెజారిటీతో గెలిపించాలి



,...గోలేటి కైరిగూడ ప్రాజెక్టులో ఐ ఎన్ టి యు సి గేట్ మీటింగ్ లో ముఖ్య అతిథిగా కేంద్ర కమిటీ జాయింట్ సెక్రెటరీ బెల్లంపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ ఐ ఎన్ టి సి బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షులు. పేరం శ్రీనివాస్ నాయకత్వంలో జరిగింది. నాయకులు మాట్లాడుతూ తెలంగాణ బొగ్గు గని సంఘం సింగరేణి సర్వనాశనం చేసిందని నాయకులు అవినీతి లంచగొండి విధానం కార్మికుల అనేక ఇబ్బందులు గురిచేసారని కార్మికుల హక్కుల సింగరేణి కాపాడుకోవాని అంటే 27 డిసెంబర్ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐ ఎన్ టి సి కి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు మాట్లాడారు ఈ కార్యక్రమాల్లో నరేందర్ ఐ ఎన్ టి సి కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ. టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి జిల్లా ఉపాధ్యక్షులు సూరం రవీందర్ గెల్లీ జయరాం యాదవ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అఫ్జల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు. ఐ యెన్ టి సి ప్రాజెక్టు సెక్రటరీ, ఐఎన్టీయూసీ నాయకులు రామారావు, ప్రకాష్, టి ఎన్ టి యు సి నాయకులు మని రామ్ సింగ్, మల్లయ్య, గద్దల నారాయణ, రఫీ నాయకులు మాధవ్, ముద్రగడ వెంకటి, కన్నూరి వెంకటేష్, సదానందం, తదితరులు పాల్గొన్నారు

# కెనడా వెళ్లే విద్యార్థులకు మరో షాక్!

## ఇకపై అలా కుదరకపోవచ్చు..

కెనడా వెళ్లే విద్యార్థులకు ఆ దేశం మరో షాక్ ఇవ్వబోతోంది. 2024 ఆ తర్వాత దేశంలోకి తాత్కాలిక విదేశీ ఉద్యోగుల ప్రవేశంపై పరిమితులు విధించే అవకాశం ఉందని కెనడా ఇమ్మిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ తెలిపారు.

తాత్కాలిక విదేశీ ఉద్యోగుల భారీ ప్రవాహాన్ని పరిష్కరించడానికి వచ్చే ఏడాది ప్రారంభంలో పలు సంస్కరణలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు.కెనడాలో తలెత్తిన హౌసింగ్ సంక్షోభానికి విదేశీ విద్యార్థులు, తాత్కాలిక విదేశీ కార్మికులు పెద్ద సంఖ్యలో రావడానికి మధ్య సంబంధం ఉందని మిల్లర్ అభిప్రాయపడ్డారు. తాత్కాలిక ప్రాతిపదికన కెనడాలోకి ప్రవేశించిన వారి సంఖ్య ఆకాశాన్ని తాకిందన్నారు. అయితే తాను నిర్దిష్టంగా ఎవరినీ లక్ష్యంగా చేసుకోవడం లేదని చెప్పారు.

విద్యార్థుల రూపంలో..దేశంలో చాలా కాలంగా అస్థిరంగా ఉన్న తాత్కాలిక విదేశీ కార్మిక వ్యవస్థ వల్ల తలెత్తుతున్న పరిణామాలపై తాను దృష్టి పెట్టడానికి ప్రయత్నిస్తున్నట్లు మిల్లర్ పేర్కొన్నారు. తాత్కాలిక వ్యవసాయ కార్మికులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ వర్క్ పర్మిట్‌లను పొందిన అంతర్జాతీయ విద్యార్థుల రూపంలో తాత్కాలిక విదేశీ కార్మికులు కెనడాలోకి ప్రవేశిస్తున్నట్లు తెలిపారు.

పెరుగుతున్న జనాభా

కెనడాలో జనాభా క్రమంగా పెరుగుతోంది. 2023 మూడో త్రైమాసికంలో ఆ దేశ జనాభా 4.3 లక్షలకుపైగా పెరిగిందని స్టాటిస్టిక్స్ కెనడా తన ఇటీవలి డేటాలో పేర్కొంది. ఇది వెల్లడైన వారం రోజుల్లోనే మిల్లర్ ఈ వ్యాఖ్యలు చేశారు. కెనడాలో 1957 తర్వాత ఓ త్రైమాసికంలో అత్యధిక జనాభా పెరుగుదల రేటు ఇదే. ఈ నివేదిక ప్రకారం.. కెనడాలో ప్రస్తుతం 4 కోట్లకుపైగా ప్రజలు నివసిస్తున్నారు. వీరిలో 3.13 లక్షల మంది




వలసదారులు ఉండటం గమనార్హం.కాగా విదేశీ విద్యార్థుల పట్ల కెనడా ప్రభుత్వం ఇదివరకే కఠిన నిర్ణయం తీసుకుంది. ఇతర దేశాల నుంచి కెనడాలో చదువుకునేందుకు వచ్చే విద్యార్థుల డిపాజిట్ మొత్తాన్ని భారీగా పెంచింది. ప్రస్తుతం ఆ మొత్తం 10వేల డాలర్లు (రూ.6.14లక్షలు) ఉండగా దాన్ని ట్రూడో ప్రభుత్వ 20,635 డాలర్లు (రూ.12.7లక్షల)కు పెంచింది. 2024 జనవరి 1 నుంచి ఈ నిబంధన అమల్లోకి వస్తుందని తెలిపింది.

# సంపాదకీయం

## సింగరేణి ఎవరిని వరించేనో !

ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తరవాత వస్తున్న సింగరేణి ఎన్నికల్లో అనూహ్యంగా బిఆర్ఎస్ దూరంగా ఉండడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. నాయకులు కూడా రాజీనామా బాట పట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం తరవాత తొలిసారిగా జరుగుతున్న ఈ ఎన్నికల్లో పట్టుకోసం బిఆర్ఎస్ ప్రయత్నించ లేదు. ఇకపోతే అధికారంలో ఉండగా సింగరేణి విషయంలో బిఆర్ఎస్ ఇచ్చిన హామీలు అమలు కాలేదన్న విమర్శలు ఉన్నాయి. పలు ప్రధాన సమస్యలపై హోరాహోరీగా ప్రచారం చేపట్టారు. ఇప్పుడు నేరుగా పోటీ చేస్తే తలబొప్పి కట్టవచ్చున్న సమాచారంతో ప్రత్యక్ష పోరుకు బిఆర్ఎస్ దూరంగా ఉందన్న విమర్శలు ఉన్నాయి. మొత్తంగా ఇప్పుడు సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో త్రిముఖ పోరు జరగనుంది. అధికార కాంగ్రెస్ కు ఇప్పుడీ ఎన్నికలు ప్రతిష్టగానే భావించాలి. అయితే కాంగ్రెస్ నేతలు ఎవరు కూడా నేరుగా ప్రచారంలో పాల్గొనడం లేదు. సింగరేణి ఏరియాలో ఇటీవల కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. దాని అనుబంధ ఎఐటియూసి ఇప్పుడు ఇదే ధీమాతో ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో నాలుగేళ్లుగా ఎప్పు డెప్పుడా అని ఎదురు చూస్తున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు ఈ నెల 27న జరగను న్నాయి. హైకోర్టు కూడా ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఇక అనివార్యంగా ఎన్నికలు జరుగబోతున్నాయి. ఈ ఎన్నికల కోసం 14 సంఘాలు నామినేషన్లు వేసినప్పటికీ ప్రధాన పోటీ మాత్రం ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, టీబీజీకేఎస్ మధ్య ఉండనుంది. టీబీజీకేఎస్ పోటీకి దూరంగా ఉంటుందని తొలుత ప్రచారం జరిగింది. అయితే తాము బరిలో ఉంటున్నామని శనివారం ఆ యూనియన్ నాయకులు ప్రకటించారు. దీంతో మూడు యూనియన్ల నడుమ త్రిముఖ పోటీ నెలకొంది. ఈ క్రమంలో సింగరేణి కార్మికులు ఏ యూనియన్‌ను ఆదరిస్తారనే విషయం ఆసక్తిగా మారింది. ఇప్పటి వరకు రెండుసార్లు అధికారం దక్కించు కున్న టిజిబికెఎస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, సింగరేణిపై అధికార పార్టీ నేతుల ముఖ్యంగా ఎమ్మెల్సీ కవిత పెత్తనం పరోక్షంగా ఉండేదన్న విమర్శలు ఉన్నాయి.



గతంలో గుర్తింపు సంఘం ఎన్నికలు 2017 అక్టోబర్ 5వ తేదీన జరుగగా, బీఆర్ఎస్‌అనుబంధ తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘం (టీబీజీకేఎస్) గెలుపొందింది. కవిత గౌరవాధ్యక్షురాలిగా ఉన్నారు. ఈసారి జరుగుతన్న పోరులో కార్మిక సంఘాలు తమ భవిష్యత్తును పరీక్షించు కునేందుకు ముందుకు సాగుతున్నాయి.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అధికారం కోల్పోవడం తో పాటు..సింగరేణి పరిధిలో కాంగ్రెస్ హవా స్పష్టంగా కనిపించింది. ఇక్కడంతా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే గెలుపొందారు. దీంతో ఆ పార్టీ అధినేత టీబీజీకేఎస్ నాయకులపై ఆగ్రహం వ్యక్తంచేసి పోటీలో ఉండేది లేదని పేర్కొన్నట్లు సమాచారం. దీంతో నిరాశ చెందిన యూనియన్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్ తమ పదవులకు రాజీనామా చేసినట్లు వార్తలు వచ్చాయి. టీబీజీకేఎస్ ఎన్నికల బరిలో ఉండదని అనుకుంటున్న తరుణంలో తాము పోటీ చేస్తామని యూనియన్ గౌరవాధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. తాము పోటీ చేస్తున్నామని యూనియన్ నాయకులు చెప్పారు. గనులు, విభాగాలపై తాము సాధించిన హక్కులను కార్మికులకు వివరిస్తున్నారు. ఏఐటీయూసీ హయాంలోనే కాంట్రాక్టీకరణ, ప్రైవేటీకరణ, యాంత్రీకరణ ప్రారంభమయ్యిందని, డిపెండెంట్ ఉద్యోగాలు పోగొట్టాయని టీబీజీకేఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, సీపీఐ కలిసి పనిచేసినా సింగరేణిలో మాత్రం ఎవరికి వారే పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టీయూసీ, సీపీఐ అనుబంధ ఏఐటీయూసీ కలిసి పనిచేస్తాయని ప్రచారం జరిగింది. కానీ యూనియన్ ఎన్నికల వరకు వచ్చేసరికి తాము విడి విడిగా పోటీచేసి తమ సత్తా చాటుకునేందుకు సమాయత్తమయ్యాయి. తమ మధ్య పొత్తు ఉండదని, వేర్వేరుగా పోటీ పడుతామని రెండు యూనియన్లు పేర్కొన్నాయి. దీంతో గుర్తింపు సంఘం ఎన్నికలు రసకందాయంలో పడ్డాయి. ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గతంలో మూడుసార్లు గుర్తింపు సంఘంగా ఉన్నది. ప్రస్తుతం నాలుగోసారి విజయం సాధించేందుకు ప్రయత్నిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో తమ యూనియన్‌కు కార్మికుల్లో ఆదరణ ఉందని, విజయం సాధించడం ఖాయమని ఏఐటీయూసీ నాయకులు చెబుతున్నారు. టీబీజీకేఎస్ వైఫల్యాలను ప్రచార అస్త్రాలుగా గనులపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. నాటి సిఎం కేసీఆర్ కార్మికులకు పలు హామీలు ఇచ్చారని, కానీ అందులో చాలావరకు నెరవేర్చ లేదని పేర్కొంటు న్నారు. ఎంతోమంది డిపెండెం ట్లకు ఉద్యోగాలు రాకుండా పోయాయని, వారి కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని పేర్కొంటున్నారు. అంతేకాకుండా మెడికల్ అన్‌ఫిట్ దందా, క్వార్టర్, సర్ఫేస్.. ఇలా ఏ పని కావాలన్నా ఒక రేటు కట్టి వసూళు చేశారని, దీంతో కార్మికవర్గంలో టీబీజీకేఎస్ యూని యన్‌పై ఆగ్రహం పెల్లుబుకుతోందని, ఇది తమకు లాభిస్తుందని ఏఐటీయూసీ నాయకులు పేర్కొంటున్నారు. ఐఎన్‌టీయూసీ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ రెండోసారి విజయం కోసం పోరాడుతోంది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరడంతో తమకు లాభిస్తుందని యూనియన్ నాయకులు భావిస్తున్నారు. పైగా కోల్‌బెల్ట్ ప్రాంతంలో ఉన్న 11 నియోజకవర్గాల్లో మొననటి అసెంబ్లీ ఎన్నికల్లో 10 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలిచారు. వారు తమ యూనియన్ గెలుపుకోసం కృషి చేస్తారనే భావనలో ఉన్నారు. ఏఐటీయూసీ, టీబీజీకేఎస్ యూనియన్లు కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చలేకపోయాయని, వీటిపై జోరుగా ప్రచారం చేస్తున్నారు. తమ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నందున ఎలాంటి హామీలు ఇచ్చినా నెరవేరే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. గత కొన్నేళ్లుగా అధికారంలో లేకపోవడంతో కేడర్‌లో నైరాశ్యం నెలకొంది. ఇటీవల టీబీజీకేఎస్ నుంచి భారీగా ఐఎన్‌టీయూసీలోకి వలసలు జరుగడంతో గెలుపు తమదేనని భావిస్తున్నారు. ఎన్నికకు మరోరోజు మాత్రమే గడువు మిగిలి ఉండడంతో ప్రతి కార్మికుడిని కలుస్తూ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. మొత్తంగా ఇప్పుడు సింగరేణి కార్మికులు ఎవరిని ఆదరిస్తారన్నది చూడాలి.

# వేర్వేరు ప్రమాదాల్లో ఆరుగురు మృతి

### రోడ్డుప్రమాదంలో ఒకరుమృతి -ప్రమాదస్థలికి బయలుదేరిన బంధువుల మృతి

నల్లగొండ,డిసెంబర్25

పొగమంచు ప్రాణాలు తీస్తోంది. వాహనాలు డ్రైవింగ్ చేయాడానికే వణికిపోతున్నారు డ్రైవర్లు. పొగమంచు కారణంగా నల్లగొండ జిల్లాలో జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. నిడమనూరు మండలం వేంపాడు స్టేజి వద్ద జరిగిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. అతన్ని చూసేందుకు వస్తున్న బంధువులు కూడా ప్రమాదం బారిన పడ్డారు. పెద్దపూర మండలం మల్లెవాని కుంట తండాకు చెందిన వారంత ఆటోలో వేంపాడు వస్తున్నారు. వాళ్లు వస్తున్న ఆట పార్వతీపురం వద్ద ప్రమాదానికి గురైంది. ఆటోను ఆయిల్ ట్యాంకర్ ఢీ కొట్టింది. ఆటోను ఆయిల్ ట్యాంకర్ ఢీ కొట్టడంతో నలుగురు చనిపోయారు. ముగ్గురు స్పాట్‌లోనే మృతి చెందారు. ఇంకో వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసాడు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి కూడా విషమంగా ఉంది. గున్య, నాగరాజు, పాండ్య, బుజ్జి చనిపోయిన వారిలో ఉన్నారు. రోడ్డు ప్రమాదంలోనే గంటల వ్యవధిలోనే ఐదుగురు చనిపోవడం ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. మక్తల్ వద్ద ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. నారాయణపేట జిల్లా మఖ్తల్ పీఎస్ పరిధిలోని జక్లెయిర్ వద్ద వాహనాన్ని వెనుక నుంచి వస్తున్న కారు ఓవర్‌టేక్ చేసింది. ఈ ప్రయత్నంలో ఆ కారు ఎదురుగా వస్తున్న వెహికల్‌ను ఢీ కొట్టింది. వికారాబాద్ జిల్లాలో పొగ మంచు కారణంగా ప్రమాదం జరిగింది. శివారెడ్డిపేట్ చెరువులోకి కారు దూసుకెళ్లింది. హైదరాబాద్ వెళ్తుండగా యాక్సిడెంట్ జరిగింది. ప్రమాద సమయంలో కారులో ఐదు మంది ప్రయాణిస్తున్నారు.

ఈ దుర్ఘటనోల ఒక్కరు గల్లంతయ్యారు. నలుగురు సురక్షితంగా బయటపడ్డారు. క్రేన్ సాయంతో కారును అధికారులు బయటకు తీశారు. ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో నిడమనూరు మండలంలో వెంపాడు స్టేజి వద్ద నడుకుంటూ వెళ్తున్న వ్యక్తిని ఓ బైకు ఢీకొట్టింది. దీంతో బైకర్ కేశవులుతోపాటు పాదచారి సైదులు మృతిచెందారు. కేశవులు మరణవార్త తెలుసుకున్న అతని కుటుంబ సభ్యులు పెద్దవూర మండలం మల్లెవాని కుంట తండా నుంచి ఆటోలో ప్రమాద స్థలికి బయల్దేరారు. ఈ క్రమంలో పార్వతీపురం వద్ద వారి ఆటోను ట్యాంకర్ ఢీకొట్టింది.దీంతో అందులో ప్రయాణిస్తున్న నలుగురు మరణించారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందగా, మరొకరు దవాఖానలో చికిత్స పొందుతూ మరణించారని తెలిపారు. గాయపడిన వ్యక్తి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. మృతులను గున్య, నాగరాజు, పాండ్య, బుజ్జిగా గుర్తించారు.

ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. కాగా, ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు చనిపోవడంతో మ్లలెవానికుంటలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి. రోడ్డు ప్రమాదం దుర్ఘటనపై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ఘటనలో పలువురు మృత్యువాత పడటంపై తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ.. సంతాపం ప్రకటించారు.

మృతుల కుటుంబాలకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని, మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరారు.

# సింగరేణిలో ముగిసిన ప్రచారం

### చివరిరోజు మంత్రుల పర్యటన -సిపిఐ తరపున కూనంనేని ప్రచారం

కొత్తగూడెం,డిసెంబర్25(

సింగరేణి ఎన్నికల ప్రచారం ముగిసింది. మంత్రులు శ్రీదర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిపిఐ నేత కూనంనేనిలు జోరుగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘం ఎఐటియూసి గెలుపుకోసం మంత్రులు పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికులపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వరాల జల్లు కురిపించారు. సంస్థలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ చేపడతామని, కార్మికులకు ఇంటి స్థలం, రూ.20 లక్షల వడ్డీ లేని రుణం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. భద్రాద్రి జిల్లా ఇల్లందు, కొత్తగూడెంలో సోమవారం నిర్వహించిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. కార్మికుల వైద్యానికి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మిస్తామని, ఎలాంటి ఖర్చు లేకుండా కారుణ్య నియామకాలు చేపడతామని అన్నారు. 'సింగరేణి దినోత్సవం రోజున సెలవుగా ప్రకటిస్తాం.


మహిళా కార్మికులు గని లోపల కాకుండా బయటే పని చేసే అవకాశం కల్పిస్తాం. కార్మికుల న్యాయ బద్దమైన డిమాండ్లను పరిష్కరిస్తాం.' అని మంత్రి స్పష్టం చేశారు. సింగరేణి వ్యాప్తంగా ఒక్క చోట మినహా అన్ని చోట్లా కాంగ్రెస్ విజయం సాధించిందని, కార్మికుల గుండెల్లో కాంగ్రెస్ ఉందని మంత్రి పొంగులేటి అన్నారు. కాంగ్రెస్ అనుబంధ సంస్థ అయిన ఐఎన్టీయూసీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 'గతంలోనే జరగాల్సిన ఎన్నికలను ఓటమి భయంతో గత ప్రభుత్వం నిర్వహించలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. నేను మంత్రిగా ఉన్నా. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి సీఎం పక్కన కూర్చునైనా సంతకం పెట్టిస్తాను. గత ఐదేళ్లలో సింగరేణి గనులు కనుమరుగై కార్మికుల సంఖ్య తగ్గుతూ వచ్చింది. పోరాటాలు చేశాం అని చెప్పుకొనే కార్మిక సంఘాలు ఇక ఉండవు. 20 ఏళ్లు ప్రభుత్వంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే.' అని మంత్రి వ్యాఖ్యానించారు. అటు పెద్దపల్లిలో కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘం ఐఎన్టీయూసీ తరఫున నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. సింగరేణి కార్మికుల సొంతింటి కలను నిజం చేస్తామని, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి హైపవర్ కమిటీ వేస్తామని, ఎఐటియూసి కార్మిక సంఘాన్ని గెలిపించాలని కోరారు. దాదాపు ఏడేళ్ల సుదీర్ఘ కాలం తర్వాత జరుగుతున్న సింగరేణి సంస్థ కార్మిక సంఘం ఎన్నికల ప్రచారానికి నేటితో తెర పడింది. ఈ నెల 27న బుధవారం గుర్తింపు సంఘం ఎన్నికలు జరగనున్నాయి. దాదాపు 13 గుర్తింపు పొందిన సంఘాలు ఈ ఎన్నికల్లో పోటీ పడుతుండగా, కార్మిక శాఖ అందించిన వివరాల ప్రకారం మొత్తం 39వేల 832 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారగా, గత 20 రోజులుగా ప్రచారం హోరెత్తించారు. భూపాలపల్లి సింగరేణి డివిజన్ లో ఓపెన్ కాస్ట్ లతో కలుపుకొని 5 గనులు ఉండగా, ఇందులో 5,350 మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. సింగరేణి వ్యాప్తంగా 86 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, పోస్టల్ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి, అనంతరం అదే రోజు సాయంత్రం కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తారు.

# మాట తప్పడం కాంగ్రెస్ డీఎన్‌ఏలోనే ఉంది

### హామీల అమలులో కాంగ్రెస్ వెనుకంజ -ఎమ్మెల్సీ కవిత విమర్శలు

హైదరాబాద్,డిసెంబర్25


మాట తప్పడం కాంగ్రెస్ డీఎన్‌ఏలోనే ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. ప్రస్తుతం ఆ పార్టీ అయోమయంలో ఉందని, ఇచ్చిన ఏ హామీని అమలు చేయడం లేదని విమర్శించారు. హిజాబ్ వివాదానికి సంబంధించి సోమవారం మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపైనా తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల్లో గెలిచిన వెంటనే కాంగ్రెస్ హామీలన్నింటినీ మరిచిపోయిందని, కర్ణాటకలో 6 హామీలు ఇప్పటికీ అమలు చేయలేదని ఆరోపించారు. 'కర్ణాటకలోని విద్యా సంస్థల్లో హిజాబ్ నిషేధాన్ని ఎత్తివేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు దాని గురించి గందరగోళంతో ఉన్నారు. వారు వాగ్దానం అమలు చేయరు. అది వారి డీఎన్‌ఏలోనే ఉంది. దేశ ప్రజలు కాంగ్రెస్ తో ఉండాలా.? వద్దా.? అనేది తేల్చుకోవాల్సిన సమయం వచ్చింది' అంటూ విమర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపైనా కవిత విమర్శలు గుప్పించారు. ఈ రోజుల్లో కొంత మంది నేతలు తమ 2 నిమిషాల కీర్తి కోసం ప్రజల మతపరమైన మనోభావాలపై దాడిని ఎంచుకుంటున్నారని మండి పడ్డారు. 'సనాతన ధర్మం విషయంలో రాహుల్ గాంధీ ఇంత వరకూ ఎలాంటి ప్రకటనా చేయలేదు. మిస్టర్ ఎలక్షన్ గాంధీని సనాతన ధర్మం విషయంలో తన స్టాండ్ అడగాలనుకుంటున్నా. దీనిపై దేశ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది.' అంటూ కవిత వ్యాఖ్యానించారు. అంతకు ముందు బీజేపీ విధించిన హిజాబ్ బ్యాన్ ఆదేశాలను తమ ప్రభుత్వం ఉపసంహరించుకుంటుందని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య శుక్రవారం ప్రకటించారు. దుస్తులు, ఆహారం, ప్రజల ప్రాధాన్యతలకు సంబంధించి ఎలాంటి రాజకీయాలు చేయకూడదని ఉద్ఘాటించారు. అయితే, శనివారం తన




ప్రకటనను పునరుద్ఘాటిస్తూ హిజాబ్ పై ప్రభుత్వ నిర్ణయం పరిశీలనలో ఉందని, దానిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

# 'నేమ్‌ప్లేట్‌లపై కన్నడ తప్పనిసరి..'

### బెంగళూరులో భాషా వివాదం




బెంగళూరు: బెంగళూరులో హిందీ వర్సెస్ కన్నడ వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. నగరంలో వాణిజ్య దుకాణాలకు ఉండే బోర్డులను కన్నడలోనే ఉంచాలని బెంగళూరు నగర మహాపాలిక సంస్థ ఆదేశాలు జారీ చేసింది.

సైన్‌బోర్డులపై 60 శాతం కన్నడ పదాలని ఉపయోగించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని బృహత్ బెంగళూరు మహానగర పాలిక చీఫ్ కమిషనర్ తుషార్ గిరి నాథ్ తెలిపారు. కర్ణాటక రక్షణ వేదిక (కెఆర్‌వి) సమక్షంలో జరిగిన సమావేశంలో ఈ మేరకు మాట్లాడారు.

"నగరంలో 1400 కి.మీ మేర ఆర్టీరియల్, సబ్ ఆర్టీరియల్ రోడ్లు ఉన్నాయి. ఈ రోడ్లపై ఉన్న అన్ని వాణిజ్య దుకాణాలను మండలాల వారీగా సర్వే చేసి.. అనంతరం 60 శాతం కన్నడ వాడని దుకాణాలకు నోటీసులు ఇస్తాం. నోటీసు జారీ చేసిన తర్వాత కన్నడ భాషా నేమ్‌ప్లేట్‌లను అమలు చేయడానికి ఫిబ్రవరి 28 లోగా సమయం ఇస్తాం. "అని గిరి నాథ్ చెప్పారు.

కొత్త ఆదేశాల తర్వాత కేఆర్‌వి మద్దతుదారుడు దుకాణాదారులను హెచ్చరిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'ఇది కర్ణాటక. కన్నడ మాట్లాడే ప్రజలు ఈ రాష్ట్రానికి గర్వకారణం. మీ రాష్ట్రంలో ఇష్టం వచ్చినట్లు చేసుకోండి. మార్వాడీలందరికీ కన్నడ రావాల్సిందే.' అని ఓ మహిళ బెదిరిస్తున్నట్లు ఆ వీడియోలో ఉంది.

కర్ణాటకలో నివసించే ప్రజలందరికీ కన్నడ రావాల్సిందేనని సీఎం సిద్ధరామయ్య గత అక్టోబర్‌లో ఇప్పటికే స్పష్టం చేశారు. దీంతో అప్పట్లోనే కన్నడ వర్సెస్ హిందీ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. సిద్ధరామయ్య గతంలోనూ కన్నడ భాషపై ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. బ్యాంకుల్లో ఉద్యోగులకు కన్నడ తప్పకుండా రావాలని ఆదేశించారు.

# సింగరేణిలో చివరి వరకు ప్రచారం

### జోరుగా ప్రచారం పెంచిన టిజిబికెఎస్

రామగుండం,డిసెంబర్25 సింగరేణిలో గత వారం నుంచి గనులు, వివిధ విభాగాల వద్ద జోరుగా ప్రచారం చేసిన నాయకులు చివరి రోజు ఓమవారం కూడా కూడా కార్మికులు, ఉద్యోగులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. తమకే ఓటేయాలని కార్మికులను కోరారు. సింగరేణిని కాపాడుకోవడం, మెరుగైన సౌకర్యాల కల్పనతో పాటు ప్రధాన సమస్యలపైనా అన్ని సంఘాలు హామీలు గుప్పిస్తున్నాయి.

టీబీజీకేఎస్ ఆధ్వర్యం లో సాధించిన హక్కులు, సౌకర్యాలను వివరిస్తూ ఓట్లు అడిగారు. ప్రధానంగా టీబీజీకేఎస్ నాయకులు చివరి నిముషంలో పోటీలోకి దిగడంతో ప్రచారం జోరుగా సాగించారు. ప్రతి ఒక్క కార్మికుడిని కలువాలని ప్రణాళిక రూపొందించుకొని ముందుకు సాగుతు న్నారు. మూడు షిఫ్టుల్లో కార్మికులను కలిసి ఓట్లు అడుగుతున్నారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయభేరి మోగించి కేసీఆర్‌కు గిఫ్ట్‌గా ఇవ్వాలని నాయకులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్ సింగరేణికి చేసిన మేలును వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. కారుణ్య నియమాకాల ద్వారా 16 వేల మందికి ఉద్యోగాలు, కార్మికుల తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం, 26 వారాల మెటర్నటీ లీవ్‌లు, అన్ని మతాల పండుగలకు పెయిడ్ హాలిడే, ఐఐటీ, ఐఐఎంలలో సీటు సాధించిన కార్మికుల పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇల్లు కట్టుకునే వారికి రూ.10 లక్షల వడ్డీలేని రుణం, సింగరేణి ఏరియాల్లో నివసించే వారికి పట్టాల పంపిణీ, డ్యూటీలో మృతి చెందిన కార్మికుడికి రూ. 20 లక్షల పరిహారం, రిటైర్డ్‌మెంట్ వయసు 61కి పెంపువంటివి వివరిస్తూ ఓట్లు అడుగుతున్నారు. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కవిత సూచనలతో అధ్యక్షుడు వెంకట్రావ్,ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య నాయకత్వంలో మూడోసారి గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.




## రియల్ ఎస్టేట్‌లో రాణించాలనుకుంటున్నారా..

ఈ చిట్కాలతో సంపద సృష్టి పక్కా..

4తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలంటే అందరూ సూచించే మార్గం రియల్ ఎస్టేట్. నిజమే ఇది చాలా ఆకర్షణీయంగా ఉంటుంది. మీరు పెట్టే పెట్టుబడిని తక్కువ సమయంలోనే రెండింతలు తెచ్చిపెడుతుంది.స్థిరమైన రాబడిని, దీర్ఘకాలిక మూలధన ప్రశంసలు(క్యాపిటల్ గెయిన్ అప్రిసియేషన్)ను అందిస్తుంది. అయితే రియల్ ఎస్టేట్ రంగం ఎంత ఆకర్షణీయంగా కనిపిస్తుందో.. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోకపోతే అంతే స్థాయిలో ముంచేస్తుంది కూడా. అందుకే ఈ రంగంలోకి దిగే ముందు మార్కెట్ కు సంబంధించిన డైనమిక్స్ ను అర్థం చేసుకోవడం చాలా అవసరం. కొన్ని అంశాలను మీరు పెట్టుబడి పెట్టే ముందు తెలుసుకోవాల్సి ఉంటుంది. వాటి గురించి రీసెర్చ్ చేయాల్సి ఉంటుంది. ప్రాపర్టీ ధరలు, లొకేషన్, మౌలిక సదుపాయాల అభివృద్ధి, మీరు



కొనుగోలు చేయాలనుకుంటున్న బిల్డర్ రెప్యూటేషన్ వంటివి పరిశోధించాల్సిన అంశాలు. అలాగే రియల్ ఎస్టేట్ లావాదేవీలలో స్థానిక నిబంధనలు, ఆస్తి పన్నులు, చట్టపరమైన విధానాలను అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంటుంది. ఈ నేపథ్యంలో రియల్ ఎస్టేట్ ను కెరీర్ గా ఎంచుకోవాలి

## వందలాది మందిని తొలగించనున్న మరో కంపెనీ..



కొత్త సంవత్సరంపై కోటి ఆశలు పెట్టుకున్న ఉద్యోగులకు, ఉద్యోగార్థులకు కంపెనీలు షాక్‌ల మీద షాక్‌లు ఇస్తున్నాయి. ఫిన్‌టెక్ సంస్థ పేటీఎం సుమారు వెయ్యి మంది ఉద్యోగుల్ని తొలగించినట్లు ప్రకటించిన గంటల వ్యవధిలోనే మరో అంతర్జాతీయ కంపెనీ వందలాది మందిని తొలగించనున్నట్లు తెలిపింది.

గ్లోబల్ స్పోర్ట్స్ వేర్ దిగ్గజం నైక్.. వ్యయాలను తగ్గించుకునే వ్యూహంలో భాగంగా వందలాది మంది ఉద్యోగులను తొలగించే ప్రణాళికలను వెల్లడించింది.

'ది గార్డియన్' నివేదికల ప్రకారం.. లేఆఫ్‌ల అమలు, కొన్ని సేవలలో ఆటోమేషన్‌ను పెంచడం ద్వారా 2 బిలియన్ డాలర్లు (రూ.16 వేల కోట్లకుపైగా ) ఆదా చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది.

గత సంవత్సరంలో అమ్మకాలలో తిరోగమనాన్ని ఎదుర్కొన్న నైక్, సంస్థాగత క్రమబద్ధీకరణ అవసరానికి అనుగుణంగా ఈ తొలగింపులు చేపడుతున్నట్లు వెల్లడించింది

. తొలగిస్తున్న ఉద్యోగులకు చెల్లించే సీవరెన్స్ ప్యాకేజీల కోసం 450 మిలియన్ డాలర్లు ( సుమారు రూ.3,742 కోట్లు)ను కేటాయించనుంది. కోవిడ్ మహమ్మారి సమయంలో 2020లో 700 మంది ఉద్యోగుల తొలగింపు తర్వాత నైక్ చేపడుతున్న రెండో లేఆఫ్ ఇది.

# ఏపీలో పెట్టుబడులు, పరిశ్రమలు.. వాస్తవాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సీఎం వైఎస్ జగన్ పారిశ్రామికంగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. నాలుగున్నరేళ్లలో సీఎం జగన్ 130 భారీ ప్రాజెక్టులు ప్రారంభించి రూ.69 వేల కోట్ల పెట్టుబడులు వాస్తవ రూపంలోకి తీసుకొచ్చారు. గత ప్రభుత ్వంలో 1,93,530 ఎంఎస్ఎ ంఈలు ఉండగా వైఎస్ జగన్ సీఎం అయిన తరువాత 3.87 లక్షల ఎంఎస్ఎంఈలు కొత్తగా వచ్చాయి. వీటి ద్వారా కొత్తగా ఉపాధి పొందిన వారు 12.61 లక్షల మంది. ఎంఎస్ఎంఈలకు గత ప్రభుత్వం పెట్టిన రూ.1586 కోట్ల బకాయిలను సైతం సీఎం జగన్ తిరిగి చెల్లించారు. అంతేకాదు.. రూ.2,087 కోట్ల ప్రోత్సాహకాలు అందించారు.ఇక ఇటీవల జరిగిన విశాఖ జీఐఎస్ సదస్సులో రూ.13.11 లక్షల కోట్లకు ఒప్పందాలు కుదిరాయి. 386 విలువైన ఒప్పందాలు ద్వారా 6 లక్షల మందికి ఉపాధి లభించే అవకాశముంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ ఆంధ్రప్రదేశ్‌లో రూ.50 వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్నారు. లక్షల మందికి ఉపాధి కల్పించే విధంగా అడుగులేస్తున్నారు. విశాఖ పెట్టుబడుల సదస్సులో ఆయన ఈ మేరకు ప్రకటించారు.వాస్తవాలు ఇలా ఉంటే రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిపై కొందరు పనిగట్టుకుని వ్యతిరేక ప్రచారం చేస్తు న్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావడం లేదు.. ఉన్న పరిశ్రమలు వెళ్లిపోతున్నాయంటూ అవాస్తవాలు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేతుల మీదుగా ఉత్పత్తి ప్రారంభమైన కొన్ని ముఖ్యమైన యూనిట్లు, సీఎం జగన్ భూమి పూజ చేసిన పరిశ్రమలు, ఎన్ని పెట్టుబడులు, ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయో చూద్దాం...ఉత్పత్తి ప్రారంభమైన కొన్ని ముఖ్యమైన యూనిట్లు

కంపెనీ: గ్రాసిం ఇండస్ట్రీస్
పెట్టుబడి : రూ.861 కోట్లు
ఉపాధి : 1,300 మంది
రంగం : కాస్టిక్ సోడా

కంపెనీ: ప్యానల్ ఆప్టో డిస్ ప్లే టెక్నాలజీస్
పెట్టుబడి: రూ.1,230 కోట్లు
ఉపాధి: 2,200 మంది
రంగం: టీవీ డిస్ ప్లే ప్యానల్స్

కంపెనీ: ఫాక్స్ లింక్ ఇండియా ఎలక్ట్రిక్
పెట్టుబడి: రూ.1,050 కోట్లు
ఉపాధి: 2,000 మంది
రంగం: ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్స్

కంపెనీ: సన్నీ ఒప్పో టెక్
పెట్టుబడి: రూ.280 కోట్లు
ఉపాధి: 1,200 మంది
రంగం: కెమెరా మాడ్యూల్స్

కంపెనీ: ఏటీసీ టైర్స్
పెట్టుబడి: రూ.1250 కోట్లు
ఉపాధి: 840 మంది
రంగం: హాఫ్ హైవే టైర్స్

కంపెనీ: రాంకో సిమెంట్స్
పెట్టుబడి: రూ.1790 కోట్లు
ఉపాధి: 1000 మంది
రంగం: సిమెంట్

కంపెనీ: డిక్సన్
పెట్టుబడి: రూ.127 కోట్లు
ఉపాధి: 1800 మంది
రంగం: సీసీ కెమెరాలు

కంపెనీ: గ్రీన్‌లామ్ సౌత్
పెట్టుబడి: రూ.800 కోట్లు
ఉపాధి: 1050 మంది
రంగం: లామినేషన్స్



కంపెనీ: ఇన్ఫోసిస్ డెవలప్‌మెంట్ సెంటర్పెట్టుబడి: రూ.35 కోట్లు
ఉపాధి: 1000 మంది
రంగం: ఐటీ డెవలప్‌మెంట్ సెంటర్

కంపెనీ: యుజియా స్టైరైల్స్ ప్రైవేట్ లిమిటెడ్పెట్టుబడి: రూ.500 కోట్లు
ఉపాధి: 750 మంది
రంగం: ఫార్మా

కంపెనీ: లారస్ సింథటీస్ ల్యాబ్
పెట్టుబడి: రూ.191 కోట్లు
ఉపాధి: 300 మంది
రంగం: బల్క్ డ్రగ్

కంపెనీ: లారస్ ల్యాబ్
పెట్టుబడి: 440 కోట్లు
ఉపాధి: 500 మంది
రంగం: బల్క్ డ్రగ్

కంపెనీ: సెంచరీ ప్యానల్స్
పెట్టుబడి: రూ.1000 కోట్లు
ఉపాధి: 2,266 మంది
రంగం: ప్లై ఉడ్

భూమి పూజ చేసిన పరిశ్రమలు

కంపెనీ: ఇంటెలిజెంట్ సెజ్
పెట్టుబడి: రూ.70 కోట్లు
ఉపాధి: 2000 మంది
రంగం: పాదరక్షల ఉపకరణాలు

కంపెనీ: సెంచరీ ప్యానల్స్
పెట్టుబడి: రూ.1600 కోట్లు
ఉపాధి: 2000
రంగం: ప్లై ఉడ్ ఫ్యానల్స్

కంపెనీ: ఆదిత్య బిర్లా గార్మెంట్స్
పెట్టుబడి: రూ.1,10,38 కోట్లు
ఉపాధి: 2,112
రంగం: గార్మెంట్స్ కంపెనీ: హిల్ టాప్ సెజ్ ఫుట్ వేర్
పెట్టుబడి: రూ.700 కోట్లు
ఉపాధి: 10,000
రంగం: పాదరక్షలు కంపెనీ: డిక్సన్ టెక్నాలజీస్



# అప్పుడు చాలా బాధపడ్డాను..

### కానీ చాలా మంది సపోర్ట్‌గా నిలిచారు: రోహిత్

వన్డే వరల్డ్‌కప్-2023 తర్వాత టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తొలిసారి మైదానంలో అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యాడు. దక్షిణాఫ్రికాతో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భారత జట్టును రోహిత్ నడిపించనున్నాడు.

సఫారీ గడ్డపై ఇప్పటివరకు అందని ద్రాక్షగా ఉన్న టెస్టు సిరీస్‌ను.. ఈ సారి సొంతం చేసుకుని తన పేరును సువర్ణ అక్షరాలతో లిఖించుకోవాలని హిట్‌మ్యాన్ పట్టుదలతో ఉన్నాడు.

ఈ సిరీస్‌లో భాగంగా తొలి టెస్టు డిసెంబర్ 26 నుంచి సెంచూరియన్ వేదికగా ప్రారంభం కానుంది. ఈ క్రమంలో ప్రీమ్యాచ్ కాన్ఫరెన్స్‌లో రోహిత్ పాల్గొన్నాడు. ప్రపంచ కప్ ఓటమి గురించి రోహిత్ శర్మను మరోసారి విలేకరులు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో రోహిత్ మాట్లాడుతూ.. 'ప్రపంచకప్‌లో మేము అద్భుతమైన ప్రదర్శన కనబరిచాం. ట్రోఫీ కోసం చాలా చాలా కష్టపడ్డాము. ఫైనల్ మ్యాచ్‌లో మేము కొన్ని విభాగాల్లో రాణించలేకపోయాం. ఆఖరిపోరులో ఓడిపోవడం చాలా బాధ కల్గించింది. కానీ ఆ విషయాన్ని మర్చిపోయి ముందుకు పోవడానికి కొత్త దారులు వెతకాలి. ఓటమి తర్వాత చాలా మంది మాకు మద్దతుగా నిలిచారు.ల అది వ్యక్తిగతంగా నన్ను ఓటమి బాధ నుంచి కోలుకునేలా ప్రేరేపించింది. ప్రస్తుతం నా దృష్టి సౌతాఫ్రికా సిరీస్ పైనే ఉంది. పరిస్థితులు ఎలా ఉన్న నేను బాగా బ్యాటింగ్ చేయడానికి 100 శాతం ప్రయత్నిస్తాను అని చెప్పుకొచ్చాడు. ఇక ప్రోటీస్ సిరీస్‌లో రోహిత్‌తో పాటు స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లి, జస్ప్రీత్ బుమ్రా కూడా భాగమయ్యారు.

# డయాబెటిస్ ఉన్నవారు ఎండుద్రాక్ష తినవచ్చా..


### తింటే ఏం జరుగుతుందో తెలుసా?



ఈ రోజుల్లో ప్రతి పదిమందిలో 8 మంది డయాబెటిస్ సమస్యతో బాధపడుతున్న విషయం తెలిసిందే. వయసుతో సంబంధం లేకుండా చిన్నవారి నుంచి పెద్దవారి వరకు చాలామంది ఈ డయాబెటిస్ సమస్యతో బాధపడుతున్నారు.

ఈ డయాబెటిస్ ఒక్కసారి వచ్చింది అంటే చాలు చచ్చే వరకు పోదు అన్న విషయం మనందరికీ తెలిసిందే. అయితే దీనిని అదుపులో ఉంచుకోవడానికి మార్కెట్ లోకి ఎన్నో రకాల మెడిసిన్స్ అందుబాటులోకి వచ్చాయి. ఆ సంగతి పక్కన పెడితే ఈ డయాబెటిస్ ఉన్నవారు ఎటువంటి ఆహార పదార్థాలు తీసుకోవాలి అన్న కూడా భయపడుతూ ఉంటారు. అటువంటి వాటిలో ఎండుద్రాక్ష (%ݛఱంఱఅం%) కూడా ఒకటి. సాధారణంగా ఈ ఎండుద్రాక్ష తినడానికి కాస్త తీయగా ఉంటుంది. %ఔవ%'%తీవ అశీష శీఅ ఔష్టుఫ్రాజూజూ. జశ్రీఅషెన్ శీ జీశీఱఅ.దాంతో ఈ ద్రాక్షను తినవచ్చా లేదా అని చాలామంది సందేహపడుతూ ఉంటారు. మరి ఈ విషయం గురించి వైద్యులు ఏం చెబుతున్నారో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఎండు ద్రాక్షలో ఐరన్, ప్రోటీన్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల శరీరానికి ఎన్నో ఉపయోగాలు ఉంటాయి. షుగర్ వ్యాధిగ్రస్తులు వారి ఆహారంలో ఎండుద్రాక్షను (%ݛఱంఱఅం%) తీసుకోవచ్చు. కానీ వాటిని అధికంగా తీసుకోకుండా మితంగా మాత్రమే తీసుకోవాలి. అన్ని పండ్ల లాగే ఎండు ద్రాక్షలో సహజ చెక్కర్లు కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. కావున దీనిని సమతుల్య ఆహారంలో యాడ్ చేసుకోవచ్చు.. ఎండు ద్రాక్షలో బోరాన్ అధికంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి అవసరమైన కణజాలలో ఒకటి బోరాన్ ఎముకలను బలోపేతం చేయడంలో ఉపయోగపడుతుంది. ప్రధానంగా ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గించడంలో ఈ బోరాన్ అద్భుతంగా పనిచేస్తుంది. ఎండు ద్రాక్షలో ఆంటీ ఆక్సిడెంట్లు ఇతర సమ్మేళనాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఎండు ద్రాక్ష తీసుకోవడం వలన రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. కాబట్టి గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని తగ్గించవచ్చు. సహజ చెక్కర్లు కాకుండా ఎండు ద్రాక్ష లో ఫైబర్, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవాళ్లకి ఇది మంచి ఆహారం కాబట్టి మంచి గ్లైసోమిక్ నియంత్రణ నిర్వహించడానికి మితంగా తీసుకోవాలి. అదేవిధంగా కొన్ని వ్యాయామాలు కూడా చేయాలి. ఇది శరీరం అంతట ఆక్సిజన్ ను సరఫరా చేయడానికి ఉపయోగపడుతుంది.

## కెప్టెన్సీపై త్వరలోనే నిర్ణయం..వారిద్దరిలో ఒకరికే ఛాన్స్- రోహిత్ శర్మ




ప్రపంచకప్ ఓటమి అనంతరం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తొలిసారి మీడియా ముందుకు వచ్చాడు. దక్షిణాఫ్రికాతో రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా రేపు సెంచూరియన్ వేదికగా తొలి టెస్టు ప్రారంభం కానుంది.ఈ నేపథ్యంలో రోహిత్ శర్మ జట్టు గురించి మాట్లాడాడు. ఇప్పటివరకు దక్షిణాఫ్రికాలో టెస్టు సిరీస్ సాధించలేకపోయామని, కానీ ఈ సారి చరిత్ర సృష్టిస్తామని రోహిత్ ధీమా వ్యక్తం చేశాడు"సౌతాఫ్రికాలో టెస్టు సిరీస్ గెలవలేదు. గతంలో రెండు సార్లు విజయానికి దగ్గరగా వచ్చాం. ఇప్పుడు చరిత్ర సృష్టించడానికి ఇదో మంచి అవకాశం. మా అత్యుత్తమ ఆట ఆడటానికి ప్రయత్నిస్తాం. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌతాఫ్రికాలో మా బౌలర్లు గొప్పగా రాణించారు. అయితే షమి లేకపోవడం మాకు తీరని లోటు. ఇక్కడ స్పిన్నర్ల పాత్ర కూడా కీలకంగా ఉంటుంది. మా దగ్గరు ఇద్దరు అనుభవజ్ఞులైన స్పిన్నర్లు ఉన్నారు""బ్యాటర్లకు ఇక్కడ సవాలుగా ఉంటుంది. సవాళ్ల కోసం మేం ఎదురుచూస్తుంటాం. తొలిసారి సఫారీ గడ్డ పర్యటనకు వచ్చిన వారికి కాస్త కఠినతరంగా ఉంటుంది. ఇక ప్రపంచకప్ కోసం చాలా కష్టపడ్డాం. ఫైనల్లో పైచేయి సాధించలేకపోయాం. ఆ బాధను మర్చిపోవడం చాలా కష్టం. కానీ ముందుకు సాగిపోవాలి.

# బందీగా వస్తోన్న ఆదిత్య ఓం




సింగిల్ క్యారెక్టర్‌తో సినిమాను నడిపించడం అంటే మామూలు విషయం కాదు. ఇలాంటి ప్రయోగమే టాలీవుడ్ హీరో ఆదిత్య ఓం చేయబోతున్నారు. 'లాహిరి లాహిరి లాహిరిలో' సినిమాతో నటుడిగా మంచి గుర్తింపు పొందిన ఆదిత్య ఓం.. ఆ తర్వాత డిఫరెంట్ కాన్సెప్ట్, కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తూ వస్తున్నారు. ఈసారి ఆదిత్య ఓం 'బందీ' అంటూ సరికొత్త కాన్సెప్ట్‌తో అందరినీ ఆకట్టుకునేందుకు రాబోతున్నారు. గల్లీ సినిమా బ్యానర్‌పై ఈ మూవీని వెంకటేశ్వరరావు దగ్గు, తిరుమల రఘు నిర్మిస్తుండగా.. తిరుమల రఘు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్‌లో సినిమా కాన్సెప్ట్ గురించి చెప్పారు. ఒక సగటు మనిషి కోరుకునేవి ఎలా ఉంటాయో చూపించారు. ఏ మన్గి÷నా ఆహారం, నీరు, డబ్బు, స్వాతంత్ర్యం కోరుకుంటారు. స్వేచ్ఛగా విహరించాలని అనుకుంటాడు. అలాంటి వ్యక్తి జీవితంలో ఏర్పడిన ఘట్టాలనే బంధీగా రూపొందించారు. ఇక ఈ ట్రైలర్‌లో అన్ని రకాల ఎమోషన్స్‌ను ఆదిత్య ఓం చూపించారు. చివరకు నగ్నంగా కనిపించే షాట్ మాత్రం అందరినీ ఆశ్చర్యపరచడం ఖాయం. అందుకే ఈ ట్రైలర్ ప్రస్తుతం వైరల్‌గా మారి టాప్‌లో ట్రెండ్ అవుతోంది. విశేషం ఏమిటంటే.. ఈ ట్రైలర్‌లో ఒక్క డైలాగ్ కూడా లేకపోవడం. ఈ చిత్రానికి వీరల్, లవన్, సుదేష్ సావంత్ సంగీతాన్ని అందించగా.. మధుసూధన్ కోట సినిమాటోగ్రఫర్‌గా వ్యవహరించారు. దేశంలోని పలు అటవీ ప్రాంతాల్లో ఈ మూవీని షూట్ చేసినట్లుగానూ.. ఇందులో ఆదిత్య ఓం ఎలాంటి డూప్ లేకుండా అన్ని రకాల స్టంట్స్ చేసినట్లుగా మేకర్స్ చెప్పుకొచ్చారు. మూడేళ్లు కష్టపడి ఏడాదిలో ఉండే అన్ని రుతువుల్ని కవర్ చేస్తూ ఈ మూవీని షూట్ చేసినట్లుగా వారు పేర్కొన్నారు. పర్యావరణ సంరక్షణ మీద తీసిన ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తామని తెలిపారు.



# మళ్లీ బిజీ అవుతున్న నిత్యామీనన్

ఆ మధ్య కాస్త నిదానించిన నిత్యామీనన్ గత ఏడాది 'తిరు' సినిమాతో మళ్లీ జూలు విదిల్చింది. అటు తమిళంలో, ఇటు తెలుగులో మంచి హిట్ అందుకుంది. దాదాపు తన కెరీర్ ముగిసిందని అందరూ అనుకుంటున్న సమయంలో వచ్చిన 'తిరు' నిత్యామీనన్‌కి మళ్లీ పెద్ద బ్రేక్‌గా నిలిచిందని చెప్పక తప్పదు. ఆ తర్వాత 'కుమారి శ్రీమతి' వెబ్‌సిరీస్ కూడా తనకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ప్రస్తుతం తమిళంలో జయం రవి హీరోగా తను నటిస్తున్న చిత్రం 'కాదలిక్క నేరమిల్లై'. 60ఏళ్ల క్రితం ఇదే పేరుతో తమిళంలో ఓ చిత్రం రూపొందింది. ఆ సినిమా ఇప్పటికీ అక్కడ క్లాసిక్. ఆ పేరుతో ఇప్పుడు సినిమా చేయడం అంటే నిజంగా సాహసమే. ఉదయ్‌నిధి స్టాలిన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆయన భార్య కిరుతిగ ఉదయ్‌నిధి దర్శకురాలు. ఈ సినిమా గురించి నిత్యామీనన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'మణిరత్నం 'ఓకే కణ్మని' తర్వాత నేను చేస్తున్న పూర్తిస్థాయి ప్రేమకథ ఇది. ఇందులో పాత్ర చాలా భిన్నంగా ఉంటుంది. కురితిగ అద్భుతమైన దర్శకురాలు. తను నా పాత్రను తీర్చిదిద్దిన తీరు అద్భుతం. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేశాం. బహుశా సమ్మర్‌లో విడుదల ఉండొచ్చు. నేను మాత్రం ప్రేక్షకుల మధ్యలో కూర్చొని ఈ సినిమా చూస్తా' అని చెప్పుకొచ్చింది నిత్యామీనన్

# సలార్ మేకింగ్ వీడియో విడుదల



టాలీవుడ్ స్టార్ హీరో ప్రభాస్, మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'సలార్'బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లతో దూసుకుపోతోంది. ఇక ఈ సినిమాలో ప్రభాస్ నటన మూవీకే హైలైట్ అని అభిమానులు చెబుతున్నారు. శ్రుతిహాసన్ కథానాయికగా నటించింది. కేజీఎఫ్ ఫేమ్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకురాగా.. బిగ్గెస్ట్ యాక్షన్ థ్రిల్లర్‌గా వచ్చింది. ఇదిలా ఉంటే.. తాజాగా 'సలార్ మేకింగ్ వీడియోను చిత్రబృందం సోషల్ మీడియాలో విడుదల చేసింది. 'మేకింగ్ వీడియో ఆఫ్ సలార్ సీజ్‌ఫైర్' పేరిట ఈ వీడియో విడుదల చేయగా.. 'సీజ్‌ఫైర్'ను తీర్చిదిద్దడంలో టీమ్ చేసిన హార్డ్ వర్క్ కనిపిస్తుంది. ఇక సినిమాలో హైలైట్‌గా నిలిచిన పలు సన్నివేశాలను ఈ వీడియోలో చూడవచ్చు. మరోవైపు ప్రభాస్ స్టైలిష్‌గా ఇదివరకెన్నడూ కనిపించని మాస్ లుక్‌లో పక్కా ఎంటర్‌టైన్ మెంట్ అందించినట్లు తెలుస్తుంది.



# సలార్ లైన్ వినగానే... మెరుపులా అనిపించింది

**చిత్రం ఒప్పుకోవడంపై ప్రభాస్**

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం 'సలార్' సక్సెస్‌ని ఆస్వాదిస్తున్నారు. గత రెండు చిత్రాలు నిరుత్సాహపరచడంతో ఈ సినిమా విజయాన్ని, అన్ని రకాలుగా ఎంజాయ్ చేస్తున్నారు. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం గత వారం ప్రేక్షకుల ముందుకొచ్చి సక్సెస్‌బాటలో కొనసాగుతోంది. ఈ చిత్రం ఆయన కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్ చిత్రాల జాబితాలో చేరింది. తాజాగా ప్రభాస్ ఓ హాలీవుడ్ మీడియాతో మాట్లాడారు. ఈ చిత్రం అంగీకరించడం వెనకున్న ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చారు. సలార్ లైన్ వినగానే ఒక మెరుపులా అనిపించింది. కథ, దర్శకుడు నెరేట్ చేసిన తీరు ఎంతో నచ్చింది. అందుకే విన్న వెంటనే అంగీకరించా. ఇన్నేళ్ల నా జర్నీలో ఇదొక భిన్నమైన పాత్ర. ఛాలెంజ్‌తో కూడుకున్నది. 'బాహుబలి' నా కెరీర్‌కు ఒక బెంచ్‌మార్క్‌ను క్రియేట్ చేసింది. ఆ తర్వాత ఎంచుకున్న సినిమాలన్నీ కొత్తదనం ఉండేలా చూసుకున్నా. అందులో భాగంగానే 'సలార్'ను అంగీకరించా. నేటి ప్రేక్షకులు వైవిధ్యమైన కంటెంట్‌ను ఎక్కువగా ఇష్టపడుతున్నారు. ప్రస్తుతం ప్రపంచమంతా భారతీయ చిత్రాల గురించే చర్చించుకుంటోంది. టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ అని కాకుండా ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అని గుర్తిస్తున్నారు. రాజమౌళి, ప్రశాంత్‌నీల్ వంటి దర్శకులతో పనిచేయడం అద్భుతమైన అనుభూతి. సలార్ పార్ట్ 1 చివరిలోనే రెండో భాగం ఉంటుందని స్పష్టం చేశాం. మొదటి పార్ట్‌తో పోలిస్తే రెండో పార్ట్ మరింత అద్భుతంగా ఉంటుంది. అంచనాలకు మించి ఉంటుందని ప్రభాస్ చెప్పారు. సినిమా టీమ్ ఊహించినట్లుగా అంచనాలను అందుకుంది చిత్రం. వసూళ్ల వర్షం కురిపిస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో 'కల్కి 2898 ఏడీ', సందీప్‌రెడ్డి వంగా తో 'స్పిరిట్'లో నటిస్తున్నారు.

# సితారతో మహేశ్‌బాబు చిత్రం...

## లైక్ కొట్టిన అర్జున్





తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ప్రతి అగ్రనటుడికి సామజిక మాధ్య మాల్లో విపరీతమైన ఫాలోయింగ్ ఉండటమే కాకుండా, వాళ్ళు పెట్టిన పోస్టులు వార్తలుగా కూడా అవుతూ ఉంటాయి. అలాగే తెలుగులో నటులకు వున్నన్ని అభిమాన సంఘాలు, అభిమానులు వేరే భాషా నటులకి లేవు. నటులకు లేకున్నా అభిమానులకు మాత్రం విభేదాలు ఉంటాయి. పక్కహీరోతో పోల్చి విమర్శలు చేస్తుంటారు. కలెక్షన్స్, రికార్డుల వలెనే ఈ అగ్ర నటుల మధ్య అంతరాలు వస్తూ ఉంటాయి అని అభిమానులు అనుకుంటూ వుంటారు. కానీ నిజానికి ఈ నటుల మధ్య ఎటువంటి విభేదాలు వుండవు. ప్రొఫెషనల్ గా వాళ్ళ మధ్య పోటీ ఉండొచ్చు ఏమో గానీ, నటులుగా వాళ్ళందరూ ఒకటే. ఇంతకు ముందు చాలామంది అదే విషయాన్నీ వేదికలమీద కూడా చెప్పారు, కానీ సామజిక మాధ్యమాల్లో మాత్రం అభిమానులు ఇతర నటుల్ని దూషించడం లాంటివి చేస్తూ వుంటారు. అయితే మా మధ్య అలాంటివి లేవని అల్లు అర్జున్ ద్వారా మరోమారు నిరూపించారు. మహేష్ బాబు తన కుమార్తె సితార పాపతో వున్న ఫోటో ఒకటి తన ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేశారు. ఆ పోస్టుకి అల్లు అర్జున్ లైక్ కొట్టారు, ఇప్పుడు ఇది వైరల్ అవుతోంది. అల్లు అర్జున్, మహేష్ బాబు పెట్టిన ఫోటోకి లైక్ కొట్టారు అని సామజిక మాధ్యమాల్లో వైరల్ అవుతూ వస్తోంది. అల్లు అర్జున్ తో పాటు, సమంత, శృతి హాసన్, అడివి శేష్ ఇంకా చాలామంది ఈ ఫోటో కి లైక్ కొట్టారు. అయితే ఇలా ఒక స్టార్ పెట్టిన పోస్టుకి ఇంకో స్టార్ లైక్ కొట్టడం కూడా వైరల్ అవటం, అభిమానులని అలరించటం సంతోషమే కదా!